# మా ప్రచురణలు

★ మాస్టరు గారి డైరీలు (3 నుండి 6 భాగములు)

★ మాస్టర్

★ నేనెందుకు ఈ యోగములో చేరాను.

★ శ్రీ పోతరాజు నరసింహం పంతులు గారు

★ OL3 & OL9 వివరణ

★ మరణ రాహిత్య ప్రయత్నము

**ఈ క్రింది పుస్తకములు కూడా లభించును.**

★ Paramanu Activities Vol–I and Vol–II

★ గంధం సీతాపతి శర్మగారి రచన (60 బ్రీతింగులు పద్యాలతో)

★ ట్రాన్స్ యోగ, సత్యదర్శనము & ప్రొఫెసర్ సి.ఎస్. రాయుడు

ఆతీత కాయ కల్పము By : T.S. Ramanujam (తెలుగు)

పైన పేర్కొనబడిన పుస్తకములు క్రింది చిరునామాలో కూడా లభించును.

**సంవత్సర చందా : రూ. 100-00**


**Sri Ch. Ramachandrappa**

**Master : C.V.V. Yoga Mithra Mandali,**

**Master C.V.V. యోగమిత్ర సంఘం (కుంభకోణము) అనుబంధ సంస్థ**

**6-193/C, Vidyaranyanagar,**

**Kalyanadurgam Bypass Road, Corner Plot,**

**Ananthapuram - 515 004.**

**Ph : 08554 - 270004**

**E-mail : atpyogafriends@rediffmail.com**



**Edited and Published by P.S.R. SARMA**

**For BRTR YOGA SAMACHARA KENDRAM, Tadepalli - 522 501.**


# MASTER C.V.V.

## Bhriktha Rahitha Tharaka Raja Yoga Samacharam

**(For Yoga Members Only)**

*I am always with you & within you*

**Master C.V.V.**

**తక్కువేమి మనకు సి.వీ.వీ ప్రక్క నుండు వరకు**


**BHRIKTHA RAHITHA THARAKA RAJA YOGA**

**SAMACHARA KENDRAM**

**5-63, R.M.S. Colony, Tadepalli.**

**Guntur District - 522 501.**

**Ph : 08645 - 273740, Cell : 98495 30824**

Master M.B.S. గారి శతజయంతి సంచిక

# MASTER C.V.V.

**B.R.T.R. Yoga Samacharam:1-07**

*Associate Editors :*

***R. KRISHNA MURTHY***

***J. NARAYANA MURTHY***

***We Pray Revered Gracious Worshipful Master C.V.V. For his Choicest Blessings Developing Purity Pure love Sympathy and Co-operative among all of us.***

***– Editor***



C.V.V. (January).p65 Shreesai Graphics Finals 2

## మాస్టర్ యం.బి.యస్. గారి శతజయంతోత్సవములు

మాస్టర్ యం.బి.యస్. (మారెళ్ల బసర శేషగిరిరావు) గారి శతజయంతి సందర్భంగా, పిడుగురాళ్ల యోగస్కూలులో ప్రత్యేక యోగసాధక ప్రార్ధనా సమావేశము డిశంబర్ 2, 3 తేదీలలో ఘనంగా నిర్వహించబడింది. వివిధ యోగకేంద్రాల నుండి వచ్చినవారు, స్థానికంగా ఉన్న సాధకులు అంతా షుమారు నూటయాభయి మంది, ఈ సమావేశములలో పాల్గొన్నారు. ఈ రెండు రోజులలో సాధకులు ఈ క్రింది ప్రార్ధనలు చేసిరి.

1. భూమి అక్షము త్వరలో సవరింపబడాలని దానికి కేంద్రము ఏర్పడాలని, స్థిరత్వము చేకూరాలని, ఇతర లోపములన్నియు సవరింపబడి పరఫెక్ట్ స్టేట్‌కు చేరాలని – ప్రార్ధనలు

2) 13, ప్లానెటరి ఫోర్సెస్

3) సాధకులకందరకు డిస్ట్రిబ్యూషన్ జరుగాలని ప్రార్ధన

4) ఆరోగ్యము కొరకు ప్రార్ధనలు

5) ఆ రెండు రోజులు 6 గం. ప్రేయర్ మెరిడియన్ ప్రేయర్, శాంతి ప్రార్ధన.

ప్రార్ధనేతర సమయములో ఈ క్రింది కార్యక్రమము జరిగింది.

1) మాస్టర్ యం.బి.యస్.గారిని గురించి వారి శిష్యులు శ్రీరాజశేఖరుని కృష్ణమూర్తి గారి, శ్రీ జొన్నలగడ్డ కృష్ణమూర్తిగారి, శ్రీమతి రెంటాల మహలక్ష్మగారి ప్రసంగములు.

2) చిన్నతనంలో వారితో పరిచయమున్న వేదపండితులు, శ్రీ కొలవాసి సూర్యనారాయణ, శర్మగారి ప్రసంగము.

3) వారి బంధువుల, కుటుంబ సభ్యుల ప్రసంగములు

4) వారి శిష్యుల సంతతి, వారి తల్లిదండ్రుల ద్వారా బసవయ్య పంతులుగారిని గురించి తాము తెలిసికొనిన విషయములు.

5) ది.14-11-1912 తేదీన మాస్టర్‌గారి డైరీలో మాస్టర్ యం.టి.ఏ.గారు మీడియమ్స్ నుద్దేశించి 'ముఖ్యగమనిక' అని ఏడు ప్రశ్నలు వేశారు. అందు మొదటి ప్రశ్నకు జవాబుగా కొందరు సాధకుల ప్రసంగములు.

6) మాస్టర్స్ నోట్స్ Volume-1 లో మొదటి 3 పేజిలలోని నోట్స్‌కు యోగమిత్రులు జానపాటి నారాయణమూర్తి గారి వివరణ.

7) మాస్టర్ యం.బి.యస్.గారి శతజయంతిని పురస్కరించుకొని, వారు తమ డైరిలో వ్రాసికొనిన యోగానుభవములను పుస్తకరూపముగా పునర్ముద్రణ గావించి, వానిని కాన్ఫరెన్స్‌కు హాజరయిన సాధకులకు పంచిపెట్టటం జరిగింది.

## రాజశేఖరుని కృష్ణమూర్తిగారి ప్రసంగ సారాంశము

"మాస్టర్ సి.వి.వి.గారు శరీరము చాలించిన పిదప వారి కార్యక్రమమును, వారి శిష్యులు, మైనంపాటి నరసింహంగారు (మాస్టర్ యం.యన్.) తాను కొనసాగించిరి. వారు 1927లో ఒంగోలులో యోగస్కూలు స్థాపించి, సహస్రాధికముగ శిష్యులకు యోగదీక్ష నొసగిరి. వారిలో మారెళ్ల బసవశేషగిరిరావుగారు పిన్న వయస్కులు. వయసులో చిన్న ఐనా, వారి గతజన్మ వృత్తాంతమును, ఆధ్యాత్మికోన్నతి గ్రహించిన యం.యన్.గారు, వారికి తగు శిక్షణ నొసంగి, తన తరువాత మాస్టర్ సి.వి.వి.గారు ప్రారంభించిన యోగ కార్యక్రమమును, కొనసాగించుటకై 1939లో బసవయ్య పంతులు గారిచే పిడుగురాళ్లలో, తాను దగ్గర ఉండి, యోగ స్కూలును ప్రారం



C.V.V. (January).p65 Shreesai Graphics Finals 3

భింపచేసి వారి నాశీర్వదించిరి. ఆ తరువాత సంవత్సరములోపే వారు శరీరము వదలిరి. మొదట పంతులు గారి వసతిగృహములో నిరాడం బరముగా ఆరంభమైన యోగస్కూలు, తరువాత స్వస్థలములో పాకాలలోనికి, అటు పిమ్మటను విశాలమైన ఆవరణలోని మట్టిమిద్దెలోనికి మారెను. నేడు యోగస్కూలు పునర్నిర్మించబడిన ఈ కట్టడమునకు తోడు నూరునూటయాభైమంది యోగసాధకులు చక్కగా ప్రార్థనలు చేసికొనుటకు విశాలమైన శాంతి భవనము ఏర్పడి యోగసాధకులకు అన్ని వసతులు కలిగియున్నది. అంతేకాదు మాస్టర్ గారి ఆశీస్సులతో 1939 నుండి నేటివరకు అవిచ్ఛిన్నముగా కొనసాగుచున్నది. వారి అనుగ్రహము వలన ఇకముందును కొనసాగగలదు.

బసవయ్య పంతులుగారు దైవీగుణసంపన్నులు 1927లో యోగంలో చేరకముందు గాయత్రి ఉపాసకులు వారికి ఆ దేవి నిత్యప్రసన్నము. యోగంలో చేరిన పది సంవత్సరములకు వారు యోగసాధకునిగా ఉన్నత శిఖరాలకు చేరిరి. యోగస్కూలు ప్రారంభించు నాటికే వారికి, దివ్య దృష్టి, పరేంగితజ్ఞానము, అంతర్వాణి నిరంతరము మాస్టర్‌గారి గైడెన్స్, వారి రక్షణ, కలిగి యుండిరి. ఒంగోలు మాస్టర్‌గారు వీరితో "నీవు ఏ ఉద్యోగము చేయనవసరము లేదు. పిడుగురాళ్లలో యోగస్కూలు నిర్వహిస్తూ, యోగ లక్ష్యసాధనకై మాస్టర్‌గారి కార్యక్రమమును ముందుకు నడిపించుకొని పోవలసినది. కుంభకోణం మాస్టర్‌గారు నేను, నీవు, శరీరములు వేరుగానున్నా, మన ముగ్గురము ఒకటే. ఇకముందు మాస్టర్ యాక్టివిటి నీ ద్వారా జరుగును. ఇవే నా ఆశీస్సులు" అని

చెప్పిరి. వారి ఆర్థిక స్థితి ఎప్పుడు ఒడుదుడుకులుగానే ఉండేది. సుఖమైన జీవితము కాకపోయినా, లోటులేని జీవితాన్ని గడుపుతూ వారు, తమ గురువుగారు తనకు ఒప్పచెప్పిన బాధ్యతను, సంతోషముగా స్వీకరించి, ఆదర్శప్రాయంగా నిర్వహించిరి.

వారు 300 వందలమందికి పైగా సాధకులకు యోగదీక్ష నొసగిరి. తనను ఆశ్రయించిన వారిచే క్రమపద్ధతిలో యోగములు, కోర్సులు చేయించటము వారికి మాస్టర్‌గారి కరుణ (గ్రేస్) డిస్ట్రిబ్యూట్ చేసి వారిని డెవలప్‌చేయటం, వారి సమస్యలకు తగు సలహాల నొసగి సంకల్పమాత్రమున వారి బాధలను తొలగించటం, సంవత్సరానికి నాల్గుసార్లు యోగ కాన్ఫరెన్స్‌లు నిర్వహించటం ఇదంతా వారి జీవితంలో ఒక పార్శ్వము. రెండవది కాశ్మిక్ వర్కు. మాస్టర్‌గారి యోగ లక్ష్యము సిద్ధించుటకై చేయవలసిన పని, సంకల్పములు, ప్రార్థనలు చేయటం ఎప్పటికప్పుడు మాస్టర్‌గారి గైడెన్స్‌లో తన కర్తవ్యము నిర్వహించటం. యోగాచార్యునిగా వారు ఈ విధి నిర్వహణను తను శరీరము చాలించేవరకు నిర్వహించిరి.

వారు నిరాడంబరులు. సత్యసంధులు. సాధకులనిన ప్రాణము. కడు బీదవారైన యోగసాధకులు వారి వద్దకు వచ్చినపుడు, వారికి ఛార్జీలు ఇచ్చి పంపేవారు. ఒకసారి ఒక రోగికి ట్రీట్‌మెంటు ఇచ్చి రోగ నివారణ చేయగా వారు, వీరికి కొంత పొలము ఇవ్వచూపగా, వీరు సున్నితంగా తిరస్కరించిరి. మరియొక సాధకుని విషయంలో కూడా ఇలానే జరిగింది. ఒకసారి, 15 రోజులకే, డిపాజిట్ చేసిన సొమ్ముకు రెట్టింపు డబ్బు ఇచ్చెదమని, గోపన్న, రాజన్న అనే ప్రబుద్ధులు పలనాటి సీమలో "గోపన్న కంపెనీ" స్థాపించారు. నీతి



C.V.V. (January).p65 Shreesai Graphics Finals 4

నిజాయితిగల బసవయ్యగారిని "పిడుగురాళ్ల బ్రాంచి 3 మేనేజరుగా వీరు నియమించారు. కొంతకాలం సాగిన తరువాత, ఆ కంపెని మూతబడే స్థితిని వచ్చింది. మిత్రులు పంతులుగారిని, వారికి స్వయంగా రావలసిన కమీషన్ తీసికొనుమని ఒత్తిడి చేశారు.

ఆ డబ్బును సంచిలలోకెత్తించి ఇంట్లో ప్రేయర్‌రూమ్‌లో కుప్పగా పోసి, మాస్టర్ గారికి నమస్కరించి కూర్చుంటే, ఆ డబ్బంతా పేదల రక్తమాంసములతో కూడియున్నట్లు విజన్ వచ్చింది. వెంటనే కొన్ని వేల కమీషన్ డబ్బు తిరిగి కంపెనీకి పంపివేశారు. న్యాయము ధర్మమును వారు ఎన్నడు వీడలేదు.

ఒకసారి వారికి నవగ్రహములు ఒక్కటొక్కటిగా దర్శనమిచ్చి, "నాయనా! నీవు లోకకల్యాణము కొరకు చేయుచున్న పని యేమిటో నాకు తెలుసు. పొరపాటున నీ నోటిగుండా వచ్చే అమంగళములను మేము పరిహరిస్తాము" అని చెప్పారట.

మరొకసారి, తన కుమారులలో ఒకరికి జబ్బు చేసి ప్రమాదస్థితిలో నుండగా 'ప్లెంటి ప్రాణ కొరకు, సూక్ష్మశరీరముతో రాశిచక్రమును దాటి నిర్వాణ లెవెల్‌ను దాటుచుండగా, ఒంగోలు మాస్టర్‌గారు కనబడి, ఎక్కడికి వెళ్లుచున్నావని అడుగగా "ప్లెంటి ప్రాణకొరకు వెళ్లుచున్నాని జవాబిచ్చారు. ఇక్కడ నేనుండగా ఇంకా పైకి వెళ్లవలసిన పని యేమున్నది అని, సరే వెళ్లమన్నారు. పంతులుగారు, ప్లెంటి ప్రాణ లెవెల్స్‌కు వెళ్లి తిరిగి భూమికి చేరారు. ఇలాంటి అనుభవాలు వారికి కోకొల్లలు. వారు నిస్సందేహముగా మాస్టరే.

## శ్రీ జొన్నలగడ్డ కృష్ణమూర్తిగారి ప్రసంగము

"వారు యోగంలో చేరటం, విచిత్ర పరిస్థితులలో జరిగింది. వారు యోగంలో చేరినప్పుడు వారికి షుమారు 25 సంవత్సరాలు. అంతకుముందు కొన్ని సంవత్సరాలుగా వారు మతి స్థిమితము లేక బాధపడుచుండేవారు. చికిత్స కొరకు వారు వెళ్లని చోటులేదు. చివరగా ఒంగోలు మాస్టర్ గారి శిష్యుడు, వారి అన్నగారి మామగారు యోగ ట్రీట్‌మెంట్ ద్వారా రోగములు నివారించటంలో నిష్ణాతులు ఐన యండ్రపాటి భుజంగరావు గారి వద్దకు వెళ్లారు. యోగంలో చేరితే అన్ని సర్దుకుపోగలవని వారు కృష్ణమూర్తి గారికి ఇనిషియేషన్ ఇవ్వాలని సంకల్పించారు. ప్రార్థన చెప్పి కూర్చోపెట్టారు. ఇనిషియే షన్‌లో ముఖ్య ప్రక్రియ 'టచ్' (తాకుట ద్వారా మాస్టర్ గారితో లింకు ఏర్పాటు చేయటం). వారు వీరికి టచ్ ఇచ్చే సమయంలో వీరి చేయి అప్రయత్నంగా పైకి లేచి వారి చేతిని గట్టిగా పట్టుకొని అద్దుకొన్నది. కళ్లు తెరచిన తరువాత వారే, వీరిని పిడుగురాళ్లలో బసవయ్యగారనే యోగ మిత్రులున్నారని వారి వద్దకు వెళ్లి యోగంలో చేరమని సలహా ఇచ్చి పంపారు. ఆ సలహా ప్రకారం వారు 1948, డిశంబర్ కాన్ఫరెన్స్‌లో, తమ అన్నగారు బావమరదిగార్లతో కలసి యోగములో చేరారు. యోగంలో చేరిన దాది వీరికి అనేక యోగానుభవములు కలగటం ప్రారంభమయింది. వారు తమ గురువు గారు, తనను ఎలా డెవలప్ చేసినది, వారితో తనకు గల అనుబంధమును గురించి, తన యోగానుభవములను గురించి అనేక వివరములు సాధకులకు తెలియచేశారు.

ఒకసారి కాన్ఫరెన్స్‌లో ప్రార్థనల అనంతరము విశ్రాంతి సమయములో వీరి తలలో ఒక బాంబు ప్రేలినంత శబ్దము వీరికి



C.V.V. (January).p65 Shreesai Graphics Finals 5

వినిపించింది. గాభరాపడి మాస్టర్ యం.బి.యస్.గారిని సమీపించారు. వారు ఏమి భయము లేదు. నూతనముగా నీ తలలో ఒక సెంటరు ఓపెన్ అయింది అని చెప్పారట.

మరొకసారి పంతులుగారు కొంతమంది సాధకురాండ్రకు వీరిని ఒక కోర్సు చెప్పమని పురమాయించారు. వారు ఇచ్చిన సూచనల ప్రకారం ఆ కోర్సు చేయించారు. కోర్సు పూర్తి అయేటప్పటికి వారు బాగా అలసిపోయారు. గొంతు బొంగురు పోయింది. ఆ స్థితిలో పంతులుగారి వద్దకు వచ్చారు. అప్పటికే పంతులుగారు వేడి, వేడిపాలు చేతిలో పట్టుకొని, వీరి కొరకే నిరీక్షిస్తున్నట్లున్నది. ఆ పాలు త్రాగి విశ్రాంతి తీసికొమ్మని చెప్పారట.

పంతులుగారుండగానే అప్పుడప్పుడు వీరిచే సాధకులకు ప్రార్థనలు చెప్పించేవారు. వీరికి గురువు గారికి సంబంధించిన దివ్యానుభూతులు అనేకములు కలవు. వీరు 1962 నుండి 1987 వరకు "పిడుగురాళ్ల యోగస్కూలు" బాధ్యతలను నిర్వహించిరి. ఒకసారి వీరి స్వస్థలమైన నరసరావుపేటలో, ఏదో ఒక పర్వదినాన, వీరి సతీమణి (ఆమె కూడా సాధకురాలే) పళ్లెంలో పూజాద్రవ్యములు తీసికొని గుడికి పోవటానికి బయలుదేరి బయటికి వచ్చింది. అప్పుడు మాస్టర్ యం.బి.యస్.గారు భౌతికంగా ఎదురయి "అమ్మా! ఇదేమిటి గుడికి పోతూ కొబ్బరికాయ తీసికొని పోవటము లేదేమిటి అని అడిగారు, ఆమె ఇంటిలోనికి పోయి తిరిగి బయటికి వచ్చేటప్పటికి వారు కనుమరుగయ్యారు.

బసవయ్య పంతులుగారికి కృష్ణమూర్తి దంపతులు ప్రేమాస్రదులు. 1960, ఏప్రిల్ 17 తెల్లవారుఝామున, వారు కృష్ణమూర్తి గారి భార్య ఆదిలక్ష్మమ్మగారికి కలలో కనబడి "అమ్మా ఇక నేను వెళ్లి పోతున్నాను. చెప్పిపోదామని వచ్చాను" అని అన్నారట.

## శ్రీమతి రెంటాల మహాలక్ష్మమ్మగారు

వీరు, తమ భర్త కీ॥శే॥ సుందరరామయ్య గారు 1957లో యోగంలో చేరామని చెపుతూ, వారి యోగ ప్రవేశమును గురించి ఒక విశేషము తెలియచేశారు. వీరు యోగంలో చేరటానికి చాలకాలము ముందే ఒంగోలు మాస్టర్‌గారు, బసవయ్య పంతులు గారితో "నీవు శరీరము చాలించటానికి 3 సం॥ముందు రెంటాల దంపతులు నీవద్ద యోగంలో చేరుతారు అని చెప్పినారట. పంతులుగారు ఈ విషయమును వారి డైరిలో నోటు చేసికొన్నారు. వీరు యోగంలో చేరు సమయంలో దానిని చూపించినారట.

వీరి స్వగృహము పిడుగురాళ్ల యోగసమ్మేళనకు ఎదురుగానున్నది. ఈ ఇల్లు కట్టే రోజులలో పంతులుగారు గృహ నిర్మాణమును తరచు పర్యవేక్షించేవారట. ఈ దపంతులు యోగము ఎడల, పంతులుగారి ఎడల మిక్కిలి శ్రద్ధాభక్తులు కలవారు. పంతులుగారు వీరిని అనేక విషయములు చెప్పినారని, వానిని వివరించుటకు ఇది సమయము కాదని వారు చెప్పిరి. వీరి వద్దకు రోగనివారణకై అనేక మంది వచ్చి, స్వస్థత నొంది వెళ్లుట పరిపాటి. శాస్త్రీయముగా ట్రీట్‌మెంట్ ఇవ్వటము తనకు తెలియదని గురువుగారిని తలచుకొని ప్రార్థనకు కూర్చొంటే, వారు ఫొటో నుండి బయటికి వచ్చి ఫలానా బ్రీథింగ్ చేయమని చెపుతారని, తానలా చేస్తే, రోగములు నివారింపబడుచున్నవని చెప్పిరి. మాస్టర్ గారి గైడెన్స్ తనకు పూర్తిగా అర్ధమగుచున్నదని, ఆ ప్రకారమే తన జీవితమును వారికి అంకితము చేసి, ముందుకు సాగిపోవుచున్నానని వారు తెలిపిరి.



C.V.V. (January).p65 Shreesai Graphics Finals 6

## కొలవాసి సూర్యనారాయణశర్మ గారు

వీరిది పిన్నల్లిగ్రామము. పరమశ్రోత్రియ కుటుంబమునకు చెందిన వారు. ఐనా కూడ పెద్ద కుమారుడు భీమశర్మ రెండవ కుమారుడు జానకి రామశర్మ. ఆ మార్గమును వీడి పిడుగురాళ్లలో పంతులుగారి వద్ద యోగములో చేరారు. అది వారి తల్లిదండ్రులకు మనస్తాపము కలిగించింది. మిగతా ఇద్దరు కుమారులను (సుబ్రహ్మణ్యశర్మ, సూర్యనారాయణశర్మ) చవట పాపాయపాలెంలోని వేద పాఠశాలలో చేర్పించారు. సూర్యనారాయణ గారు ఆ రెండు గ్రామాలకు మధ్య త్రోవలోనున్న పిడుగురాళ్ల యోగాశ్రమములో విశ్రాంతి కొరకు ఆగిపోవుచుండెడివారు. ఈ అన్నదమ్ములకు పంతులు గారి ఎడల భక్తి ప్రపత్తులు కలవు. (చిన్నతనము కనుక, పంతులుగారితో స్వేచ్ఛగా మాట్లాడుచుండెడివారు). పంతులుగారు సూర్యనారాయణశర్మను పిలచి, తన కుడి బొటనవ్రేలు పట్టుకొని వేదము పఠించమని చెప్పెడివారట. విధివశముజి వీరి పెద్దన్నగారు మరణించినపుడు, వారి తల్లి దుఃఖముతో కుమిలిపోయే రోజులలో, పంతులుగారిని కలవటం జరిగింది. ఆమె తన గోడును వారికి చెప్పి, తాను పుత్రశోకమును భరించలేకున్నానని విన్నవించుకొన్నదట బసవయ్య పంతులుగారు, జాలిగా ఆమె వైపు చూచారట. మరుక్షణమే ఆమె దుఃఖమంతా మంత్రించినట్లు మటుమాయమయిందట. తాను యోగాన్ని గురించి, వైదిక మతాన్ని గురించి, పంతులుగారితో చర్చ చేసేవాడినని తుదకు ఈ నూతన యోగము శ్రేష్ఠమైనదని నిర్ణయానికి వచ్చానని, కాని వైదిక మతాభిమానులయిన తల్లిదండ్రులను

C.V.V. (January).p65 Shreesai Graphics Finals 7

నొప్పించుటకు ఇష్టము లేక యోగములో చేరలేకపోయినానని వారు తెలియచేశారు.

బసవయ్య పంతులుగారిని గురించి వారి పెద్ద అల్లుడు, పిడుగు చెన్నకేశవరావుగారు, వారి చిన్న కుమార్తె, శ్రీమతి జ్ఞాన ప్రసూనాంబ గారు, తమ జ్ఞాపకాలను అనుభవాలను సాధకులకు నివేదించారు.

ఇట్లే పంతులుగారి వద్ద యోగంలో చేరిన అక్కిపెద్ది అనసూయమ్మ గారి కుమార్తె శ్రీమతి లక్ష్మిగారు తన చిన్నతనంలో పంతులు గారింటికి, తల్లి వెంట వెళ్ళటం గురువుగారిని దర్శించటం, యోగమిత్రుల సమావేశములు – వీనిని గురించి తెలియచేశారు.

యోగమిత్రులు జానపాటి నారాయణమూర్తిగారు తాను తన తండ్రి రామలింగయ్య గారి ద్వారా బసవయ్య పంతులు గారిని గురించి చాల విషయములు తెలిసికొన్నానని చెప్పి వానిని సాధకులకు ఇలా తెలియచేశారు.

1) వారి తండ్రిగారు యోగసాధకులు ప్రతిరోజు యోగాశ్రమానికి వచ్చి ప్రార్థన చేసికొనేవాడు. ఒకసారి చెప్పుడు మాటలు విని గురువుగారిని శంకించాడు. ఆయనను గురించి దురభిప్రాయము ఏర్పరచుకొన్నాడు. ద్వేషం పెంచుకున్నాడు. ద్వేషం పరాకాష్ట దశకు చేరింది పంతులుగారిని మట్టుపెట్టాలని, కత్తి తీసికొని ఆశ్రమానికి వచ్చాడు. గేటులో నుండి లోపలికి ప్రవేశించాడు. ఎదురుగా బసవయ్య పంతులుగారు ఇదంతా గమనిస్తున్నాడు. రామలింగయ్య గారిని చూచి, 'అరే అటు చూడరా అని ఇంటివైపు చూపగా, అక్కడ యం.బి.యస్.గారు గేదెలకు గడ్డికోస్తూ కనబడ్డాడు. వ్యక్తి ఒక్కరు రూపములు రెండో – వారి గొప్ప తనము గ్రహించాడు. తన తప్పు



తెలిసికొని క్షమాపణ వేడుకున్నాడు.

2) గంటా పద్మనాభం దాచేపల్లి నివాసి. కడు బీదవాడు. యోగసాధకుడు. పంతులుగారి ఎడ భక్తిశ్రద్ధలు కలవాడు. గ్రామాలకు తమలపాకులు తీసికొని వెళ్లి అమ్ముకొని జీవించేవాడు. బరువైన మోపులు మోసికొని పోయేటప్పుడు పంతులుగారు. వారి వెంటనే నడుస్తూ మాట్లాడుతూ వూరి పొలిమేరలదాకా వచ్చి సాగనంపేవాడట. ఆయన ప్రక్కన ఉన్నంతసేపు అతనికి బరువు తెలిసేది కాదట.

3) కొబ్బరి వేంకట్రామమ్మ గారు యోగసాధకురాలు. పంతులు గారన్న ప్రాణము ఇంటిలో అన్నివిధాల చాకిరి చేసేది. అమ్మగారికి పురుళ్లన్ని, ఆమే పోసేది. పిల్లలందరకు ఆమె బామ్మ గారు. ఆమె ఒడిలో పడుకొని సేద తీరేవారు. ఆమె రైతు బిడ్డ. ఆశ్రమానికి దగ్గరలో రైలుకట్ట కావల గడ్డి కోసుకొని పోయేది. గడ్డిమోపు కట్టు అతి కష్టంగా ఎత్తుకొని నడుస్తున్నది. పంతులుగారు కనబడ్డారు. ఆమెతో మాట్లాడుతూ ఒక చేతిలో ఆ మోపున వెనుక పట్టుకొని నడవటం ప్రారంభించారు. ఆయన ప్రక్కన అలా ఉన్నంతసేపు ఆమెకు ఆ మోపు తేలికగా ఉండేది. వాస్తవంగా ఆ సమయములో పంతులుగారు ఇంటిలోనే ఉన్నారు.

యోగగోష్టిలో యం.టి.ఏ.గారి మొదటి ప్రశ్నకు జవాబుగా నారాయణమూర్తిగారు, రాజశేఖరుని కృష్ణమూర్తిగారు, జొన్నలగడ్డ కృష్ణమర్తిగారు, ఆర్.ఎస్.పి. శాస్త్రి, టి.వి.శాస్త్రిగారు, గుదె సుందరరామయ్య గారు మాట్లాడినారు. యోగలమును గురించి దాదాపు అందరు ఏకీభవించారు. యోగలక్ష్యము, మానవునికి శాశ్వతత్వము, (Eternity) అమృతత్వము (Immortality)

స్వాతంత్ర్యము (Independence) కలిగి నాశనము లేని, రూపము మారని శరీరము కల్పించుటయే. ఆ శరీరము ప్యూర్ మెర్రిలైఫ్ రూపము. ఆ శరీరము తగుమాత్రము, ఘనీభవించిన ఈథరిక్ రూపము (condensed Ether form). అది సుపీరియర్ మాన్యుఫేక్చర్ మెర్క్యురితో ప్రకాశించునది. సుపీరియర్ ఈథర్ కవరింగ్ కలది. విషయము ఒకటే అయినా వివరణలో ఒక్కొక్కరు తమ అవగాహనను గురించి వ్యాఖ్యానించిరి. సుందరరామయ్య గారు మాత్రము వీరందరితో విభేదించి, తన అనుభవము ఆధారంగా నూతనముగా వ్యాఖ్యానించిరి.

డిశంబరు 3 తేది మధ్యాహ్నము మెరిడియన్ ప్రేయరుతో ఈ యోగ కాన్ఫరెన్స్ సుసంపన్నమయింది.

**ఆర్. కృష్ణమూర్తి**
పిడుగురాళ్ళ యోగాస్కూలు
10-12-2006

## యోగ సాధకులకు నమస్కారము

మాస్టర్ ఎం.బి.ఎస్.గారి శతజయంతి సందర్భముగా నా అనుభవాలను అనుభూతులను చెప్పుకోవాలని వుంది.

నేను మేడ్చల్ అను గ్రామంలో ఒక చిన్న ప్రైవేటు కంపెనీలో ఉద్యోగము చేస్తున్నాను. ఈ గ్రామం సికింద్రాబాద్‌కు 30 కిలోమీటర్ల దూరంలో వున్నది. నా పరిసరములలో ఒక్క యోగసాధకుడు కూడా లేడు. ఒంటరి నైతిని కద ఒక్కరైనా యోగమిత్రుడు దొరికితే బాగుండునని తపన చెందే వాడిని.

అదృష్టవశాత్తు రాజశేఖరుని కృష్ణమూర్తి గారి జాడ లభ్యమయింది. ఈయన పరిచయంతో నా దాహం తీరింది. ఇక



అప్పుడపుడు సికింద్రాబాద్ వెళ్ళి ప్రార్థన చేసుకొంటున్నాను. వారు తమ శిష్యులతో సమానంగా చూసుకొంటారు. వీరు పిడుగురాళ్ళ ఆశ్రమమును నడిపిస్తుంటారు.

పిడుగురాళ్ళ ఆశ్రమమును గురించి విన్నాను కాని అక్కడికి వెళ్ళే భాగ్యం కలుగలేదు. యోగంలో చేరిన నాలుగు సంవత్సరముల నుండి వెళ్ళాలని అనుకొంటుండేవాడిని. కృష్ణమూర్తి గారి శిష్యులు నన్ను పిడుగురాళ్ళ రమ్మని అంటుండేవారు. ఆర్థిక స్థితి అనుకూలంగా లేనందున వెళ్ళలేకపోయేవాడిని. నా ఈ స్థితిని గమనించిన మిత్రులు వారే ఖర్చులు భరించి తీసుకుపోయినారు.

పిడుగురాళ్ళ యోగా సెంటరు వాతావరణం నన్ను పులకరింప జేసింది. ముఖ్యంగా ఎం.బి.ఎస్.గారి ఫోటో మనిషి అక్కడ వున్నట్లుగా వుంది. అక్కడ ప్రార్థన చేస్తున్నంత సేపు ఇదివరకు ఎన్నడు రానంత గ్రేస్ వచ్చింది. ఒకానొక ఏకాంత సమయంలో ఎం.బి.ఎస్. గారి ఫోటోకి అతి దగ్గరగా కూర్చుని ప్రార్థన చేశాను. టచ్ ఇస్తే ఏవిధంగా ఒత్తిడి వస్తుందో అదే విధంగా అనుభూతి కల్గింది. పది నిమిషాలు కూర్చున్నాను. ఈ పది నిమిషాల కాలము నెత్తిమీద ఒత్తిడి కొనసాగింది.

సమావేశాలు జరిగినంతకాలం మంచి వర్కింగు, గ్రేస్‌ను పొందగలిగాను. ఎప్పటినుంచో వున్న కోర్కె తీరింది ఊహించని ప్రతిఫలం లభించింది.

కృష్ణమూర్తిగారు అప్పుడప్పుడు టచ్ ఇస్తుంటారు. ఒకరోజు ప్రార్థనలో ఆయన టచ్ ఇచ్చారు. ఐదు నిమిషాల తరువాత నా నెత్తి మీదనించే చేయి తీసేస్తున్నారు. సరిగ్గా అదే సమయంలో ఒక విజన్ వచ్చింది.



C.V.V. (January).p65 Shreesai Graphics Finals 8

నా ఆశ్చర్యానికి అంతులేదు. ఆనందంతో పొంగిపోయాను. టచ్ ఇచ్చింది సాక్షాత్తూ ఎం.బి.ఎస్.గారు ఆ మహానుభావుడు ఎట్లా వుంటాడో తెల్సింది. ఆయన కరుణను పొందడం ఎంత అదృష్టం. కృష్ణమూర్తి గారిలో ఎం.బి.ఎస్.గారు కన్పించారు. ఈయనలో నుండి ఆయన కన్పించారు. ఈ అనుభవాన్ని ఎప్పటికీ మర్చిపోలేను.

ఉద్యోగం, వ్యాపారం చేసుకొంటూ యోగం చేయటం సాధారణ విషయం. యోగ సాధనే ఉద్యోగం కావటం అసాధారణం. ఎం.బి.ఎస్.గారిది full time job full గా సక్సెస్ అయినారు. అనితర సాధ్యమైన ఈ పని ఆ మహనీయునికే సాధ్యపడింది.

మరొకసారి నా భార్య పిల్లలతో ఇంట్లో ప్రార్థన చేస్తుండగా ఒక విజన్ వచ్చింది. ఒక దుష్టశక్తి గుమ్మందాటి లోపలకు వస్తున్నది. భయంతో వెంటనే మాస్టర్ నమస్కారం అన్నాను.

అది వెనక్కి తిరిగి పరుగోపరుగు. పరుగెడుతున్న కాళ్ళు కన్పించాయి. కారణం ఏమిటంటే దాని కెదురుగా ఎం.బి.ఎస్.గారు కూర్చున్నారు. అది పరుగు తీసిన విధానం ఇంట్లో వాళ్ళందరికి చెప్పాను. అందరం నవ్వుకొన్నాం.

ఆ విధంగా ఆ మహానుభావుడు మాకు రక్షణగా వుండి ఆదుకొన్నాడు. ఆ తరువాత నాకనిపించింది. మాస్టరుగార్ని చూసి ఆ దెయ్యానిక్కూడా యోగ వాసన తగులకపోతుందా అని.

ప్రార్థన చేయడం వర్కింగ్ గమనించడం మామూలుగా అందరం చేస్తున్నటువంటి సామాన్యమైన విషయమే. ఆది పరబ్రహ్మ తత్వం తన సంకల్పం నెరవేర్చుకోవడం కోసం. ఈయన శరీరం ద్వారా వర్క్ చేస్తుండడం సామాన్య విషయం కాదు. ఆ స్టేజికి చేరితేగాని ఆ వర్కింగ్ అర్థం కాదు.



C.V.V. (January).p65 Shreesai Graphics Finals 9

నేను యోగసాధకుడిని అయినాను. యోగము బాగానే వర్క్ చేస్తున్నది. ఇక మా వాళ్ళను డెవలప్ చేయాలి అని బుద్ధి పుట్టి వారిని గురించి ఆలోచించడం ప్రార్థనలు చేయడం. మొదలుపెట్టాను. మనసులో ఎక్కడో ఇది సరికాదు అనిపించినా ఆ ఆలోచనను పక్కకు నెట్టి అదే పనిగా ప్రార్థనలు చేయడం మొదలుపెట్టాను.

ఉద్యోగంలో ఒత్తిడి వలన ప్రార్థన చేసుకొనే వ్యవధి లేని పరిస్థితి వచ్చింది. పదేపదే మా కుటుంబీకుల కొరకు, మిత్రుల కోసం సంకల్పం చేయటం వల్ల నా ఎనర్జీ అంతా ఖర్చయింది. ప్రార్థనలు చేసుకోవటం తగ్గింది. చివరికి పరిస్థితి ఎట్లా అయింది అంటే మంచం పట్టే స్థితి వచ్చింది. సాయంత్రం ప్రార్థన సమయం అయింది. నా పరిస్థితి బాగు చేయండని మాస్టరు గారికి దండం పెట్టుకొన్నాను. ప్రార్థనలో కొన్ని క్షణాలపాటు విజన్ వచ్చింది అస్పష్టమైన తెల్లని రూపం కనిపించింది. జాలిగా చూస్తున్న కళ్ళు అది ఆజానుబాహు డయిన ఎం.బి.ఎస్.గారి రూపం. అలాగే చూస్తున్నాను. ఆయన ఏదో అని వెళ్ళారు. వినపడలేదు. కానీ అర్థం అయింది. దాని భావమేమిటంటే ముందు నీవు సాధన సరిగ్గా చేయి అని. ఆ మాట మహామంత్రంలా పనిచేసింది. కనువిప్పు కల్గించారు. తనకు మాలిన పని పనికిరాదు అనుకొన్నాను. గైడెన్సు రావటం గొప్పతనం కాదు పాటించడం గొప్పతనం.

మరోసారి ఎం.బి.ఎస్.గారు కనిపించినందుకు మురిసి పోయినాను.

మాస్టరు ఎం.బి.ఎస్.గారి "నేను నా యోగసాధన అనే పుస్తకం అందరూ చదవవదగినదని నా అభిప్రాయం."

ఆయన అనుభూతులు, అనుభవాలు యోగసాధకుల అంతరంగంలోనికి వెళ్ళి స్పర్శిస్తాయి. సాధకులు మాటలతో చెప్పలేని, రాయలేని సున్నితమైన అనుభూతులను, భావాలను ఆయన స్పష్టముగా తెలియజేసినారు.

ఆయన మనలో నుండి వెళ్ళినవారు మనతోనే వుంటారు. సాధకుని స్థాయి నుండి మాస్టరు స్థాయికి ఎదిగిన మహనీయుడు ఆయన.

ఆయన రాసిన విషయాలు సాధకులను ముందుకు నడవమని చెబుతాయి. ఆయన జీవిత అనుభవాలు మనకు కష్టాల్లో ఊరట కల్గిస్తాయి.

ఎప్పుడైనా తప్పు చేస్తున్నపుడు గాని యోగానికి సంబంధించని విషయాలు ఆలోచిస్తున్నపుడు గాని, సాధకుడు ఎలా వుండాలి అని అనుకొంటున్నపుడు గాని మాస్టరు ఎం.బి.ఎస్. సిగరెట్ కాలుస్తున్నట్లుగా లేదా దూరంగా నిలబడి చూస్తున్నట్లుగా కన్పిస్తుంటారు.

మాస్టరు ఎం.బి.ఎస్. నమస్కారము

శుభం

\- టి. దామోదరస్వామి, మేడ్చల



C.V.V. (January).p65 Shreesai Graphics Finals 10

# స్మృతి పథంలో దిడుగు నారాయణరావు

('సత్యయోగం' గ్రంథ రచయిత మాస్టర్స్ నోట్స్ 1, 2 Volumes కు వివరణ - వ్రాసిన యోగమిత్రులు కీ॥శే॥ దిడుగు నారాయణరావు గారు శరీరము చాలించి ది.16-1-2007 నాటికి 19 సంవత్సరములయినది. ఈ సందర్భంగా వారిని గురించి శ్రీ రాజశేఖరుని కృష్ణమూర్తి గారు, వ్రాసి పంపిన ప్రత్యేక వ్యాసమును ప్రకటిస్తున్నాము.)

(సంపాదకుడు)

వీరి స్వగ్రామము గురజాల సమీపమున గల పల్లిగుంత అను కుగ్రామము. వీరి పెద్ద అన్నగారు కీ॥శే॥ దిడుగు గోపాలకృష్ణమూర్తి గారు ఒంగోలు మాస్టర్ గారి శిష్యులు మాస్టర్ యం.బి.యస్.గారి అనుంగు మిత్రుడు. వీరిరువురు తమ యోగానుభవములను పరస్పరము తెలుపుకొనుచు చర్చ చేసుకుంటూ ఉండేవారు. నారాయణ రావు గారు గురజాల హైస్కూలులో నాకు మూడు సంవత్సరములు సీనియర్. వీరు చమత్కారి. సంభాషణా చతురుడు. మేధావి. విమర్శకుడు. విద్య ముగించుకొన్న తరువాత వీరు షుమారు 1946 ప్రాంతములో పిడుగురాళ్లలో మారెళ్ల బసవశేషగిరిరావు గారి వద్ద యోగంలో చేరారు. అప్పటినుండి యోగమిత్రులుగా మా పరిచయము కొనసాగింది. అన్నగారి వద్దనున్న యోగ బుక్స్ చదవటం, చిన్నన్న దిడుగు చంద్రశేఖరరావు గారితో యోగాన్ని గురించి చర్చలు - అన్నియు వీరి జీవిత గమ్యమును నిర్దేశించినవి. లౌకికంగా స్థిరపడాలని పెద్దన్నగారి సలహాపై లాయర్‌గా నర్సరావుపేటలో ప్రాక్టీసు మొదలుపెట్టటం జరిగింది. స్థిరంగా అక్కడ ఉండలేకపోయారు. హైదరాబాద్‌కు మకాం మార్చారు. పబ్లిక్

ప్రాసిక్యూటర్‌గా సెలెక్షన్ వచ్చినట్లే వచ్చి, రాజకీయ ఒత్తిళ్ల వలన అవకాశము చేజారిపోయింది. దృష్టి, యోగం వైపు మళ్లింది. ఒంగోలు మాస్టర్‌గారి శిష్యులతో పరిచయాలు పెంచుకున్నారు. కవులూరి సీతారామయ్యగారు, మైనంపాటి మధుసూదన దాసు (MN గారి చిన్న కుమారుడు) మైనంపాటి అప్పారావు గారు (MN గారి మూడవ కుమారులు) మన్నవ హనుమంతరావు గారు, మరికొంతమంది పెద్దలతో సాంగత్యము పెరిగింది. విజయవాడలో సీతారామయ్య గారింట్లో యోగ కాన్ఫరెన్స్‌లు క్రమం తప్పక జరిగేవి. సీతారామయ్య గారు, దాసుగారు, నారాయణరావు గారు నిర్వహించేవారు. యోగాన్ని గురించి వీరు చర్చలు జరిపేవారు. యోగము త్వరలో సిద్ధించాలంటే ఏ కార్యక్రమము అనుసరించాలి అనే విషయమును గురించే వీరి ఆలోచన, ప్రణాళిక. నారాయణరావు గారు వీలయినంతమంది మీడియమ్స్‌ను కలిసి వారి అభిప్రాయములను తెలిసికొన్నారు. శంకరయ్యర్ గారు, వావిలికొలను వెంకటరమణారావు గారు, పోతరాజు నరసింహం పంతులు గారు, ప్రత్తిపాటిపాటి శోభనాచలం గారు మొదలైన వారిని కలిశారు.

గురువుగారైన బసవయ్య పంతులు గారు 1960 ఏప్రిల్ 17వ తేదీన స్థూలశరీరమును వదలిరి. కొద్ది కాలము పిడుగురాళ్ల సెంటర్‌లో అనిశ్చిత స్థితి నెలకొన్నది. శిష్యులు నిరాశకు లోనైనారు. ఆ రోజులలో వీరు, చంద్రశేఖరరావు గారు థియసాఫికలో సొసైటీ వారు అనుసరించు గ్లాసు ఎక్స్‌పెరిమెంట్ ద్వారా శరీరము వదలిన వారి ఆత్మలను ఆహ్వానించి తమ సందేహములకు ఉత్తరములు, తెలిసికొన ప్రయత్నించిరి. ఆశించిన ఫలితము కనబడలేదు. ఆ రోజులలో మదరాసులో ఉండే గాలి బాలసుందరరావు గారితోను శార్వరి గారితోను పరిచయము పెంచుకున్నారు. యోగం కొరకు



C.V.V. (January).p65 Shreesai Graphics Finals 11

తాను ఏదో చేయాలి అనే తహతహ ఎక్కువయింది. ఒకసారి కుంభ కోణము వెళ్లినపుడు, మదర్ వీరిని, మాస్టర్ గారి ప్రేయర్ రూములో 'ట్రూత్ సెంటర్' వద్ద మాస్టర్‌గారు కూర్చొనే కుర్చీలో కూర్చో పెట్టటం జరిగింది. ఈ సంఘటనతో ఇంతకుముందున్న అనుమానములన్ని తీరిపోయినవి. తన కర్తవ్యమేమో అర్థమయింది. సి.వి.వి.గారు యం.యన్.గారు, యం.బి.యస్.గారు కొనసాగించిన 'యోగ' కార్యక్రమమును నిర్వహించటానికే తాను జన్మించినానని దృఢ నిశ్చయానికి వచ్చారు. ఆ దిశలో తాను ముందడుగు వేశారు.

1971 ప్రాంతంలో, డా॥ గాలి బాలసుందరరావు గారు 'మాస్టర్ యోగ జర్నల్'' అను త్రైమాసిక పత్రికను ఆంగ్లములో ప్రారంభించారు. అంతవరకు అజ్ఞాతంగానున్న మన యోగానికి ప్రాచుర్యం కలిపించారు. మొదటి పత్రిక 1971 ఏప్రిల్‌లో ప్రచురింపబడింది. మీడియమ్స్ పోతరాజు నరసింహంగారు టి.యస్. శంకరయ్యర్ గారు, వావిలి కొలను వెంకటరమణారావు గారు, మన్నవ హనుమంతరావు గారు తదితరుల వ్యాసములు అందు చోటు చేసికొనినవి. గాలి బాలసుందరరావు గారు కొన్ని కారణముల వలన జర్నలు ప్రచురణ బాధ్యతను పి.ఎస్.ఆర్. శర్మగారికి అప్పగించినారు. విజయవాడ నుండి జర్నల్ ప్రచురణ జరిగింది అప్పటి నుండి, 'యోగ జర్నల్' సంపాదకత్వమును, నారాయణరావు గారు చేపట్టారు. జర్నలు ఇంగ్లీషులో కాక తెలుగులో ప్రచురించటం మొదలయింది. ఈ గురుతర బాధ్యతను వారు శరీరం చాలించేవరకు (16-1-1988) నిర్వహించిరి. వీరికి అనేక దివ్యానుభూతులు కలవు. పెద్దల ద్వారా అనేక విషయములు గ్రహించిరి. తన మేధాశక్తికి తోడు మాస్టర్‌గారి గైడెన్స్ అర్థము చేసికొనే శక్తి లభించింది. తన యోగ విజ్ఞానాన్ని జర్నలు ద్వారా సాధకులకు పంచిపెట్టారు. యోగ

థియరిని గురించి అనేక వ్యాసాలు వ్రాశారు. సామాన్యముగా సాధకులకు కలుగు అనేక సందేహములకు, తాను ప్రశ్నలు జవాబులు అనే శీర్షిక ప్రవేశపెట్టి వివరణ ఇచ్చారు. వీరు ఏది వ్రాసినా ఏది మాట్లాడినా, సాధికారముగా, తన అభిప్రాయమునకు మూలము (కారణములు) తెలియచేశారు. వీరు ప్రయోగశీలి. 1974లో గుంటూరు బ్రాడీపేటలో తన వసతిగృహములో యోగకేంద్రమును ప్రారంభించారు. తరువాత ఈ కేంద్రము, యస్.వి.కాలనిలోని వీరి స్వగృహమునకు మారింది. కాలక్రమమున, యోగాన్ని గురించి తెలిసికొనుటకు, సందేహ నివృత్తి కొరకు అనేకమంది రావటం మొదలయింది. అనేకమంది వీరి వద్ద యోగములో చేరారు. యోగాన్ని గురించి, బహుధా కృషి చేసి, మూలములను శోధించి తెలుగులో, ప్రాచీన యోగములు ఆధ్యాత్మిక సాధనలు, సృష్టిలోని లోపములు భృక్తరహిత తారక రాజయోగము యొక్క పుట్టు పూర్వోత్తరములు, మాస్టరుగారి జీవితము, నూతన యోగము ప్రారంభము కాకముందు, ఆ తరువాత, మాస్టర్ సి.వి.వి.గారు సలిపిన, ఆధ్యాత్మిక ప్రయోగములు నూతన యోగ విధానము, మొదలగు అంశములను విశదీకరిస్తూ "సత్యయోగం" అనే గ్రంథాన్ని రచించారు. దీనిని మన యోగమును గురించి తెలుగులో మొట్టమొదటి ప్రామాణిక గ్రంథమన వచ్చును. మాస్టర్స్ నోట్స్ నాలుగు భాగములుగా నున్నది. అందు మొదటి రెండు భాగములకు సుదీర్ఘమైన వివరణ వ్రాశారు. అది, వారుండగా అచ్చు కాలేదు.వారు శరీరము చాలించిన పిదప, వారి అనుయాయులు R.S.P. శాస్త్రిగారు దీనిని అచ్చొత్తించిరి. వారు జీవించియున్నపుడు ప్రతిరోజు వారింటిలో, జనరల్ ప్రేయరు అనంతరము యోగగోష్టి జరుగుచుండెడిది. మాస్టర్స్ నోట్స్‌లోను, యోగ సిద్ధాంతములోను,



C.V.V. (January).p65 Shreesai Graphics Finals 12

సాధకులకు గ్రాహ్యము కాని అనేక పారిభాషిక పదములున్నవి. నారాయణరావు గారు శోధించి, వీటినన్నింటిని కూర్చి ఇంగ్లీషులో వర్ణక్రమానుసారము, ఆ పదములకు సంగ్రహ నిర్వచనములు వ్రాసిరి మరియు మన యోగము సిద్ధించుటకు, విశ్వములోను గ్రహములలోను, భూమిలోను, మానవులలోను జరుగవలసిన సవరణలు, మార్పులు, చేర్పులు నూతన నిర్మాణములు - వీనిని కూర్చి 'వర్కింగ్స్ అండ్ ఎడ్జస్ట్‌మెంట్స్" అను పట్టిక తయారుచేసిరి. విజయవాడలో ఒక కాన్ఫరెన్స్‌లో నారాయణరావు గారు, దాసుగారు, కవులూరి సీతారామయ్యగారు, అనేక యోగమిత్రులతో కలిసి, (working and adjustments) దీనిని, ఒక కోర్సులాగా ప్రాక్టీసు చేయగా, సీతారామయ్య గారికి మాస్టర్ సి.వి.వి.గారి తేజస్వరూపము విజన్‌లో కన్పించినది. వర్కింగ్స్ అండ్ ఎడ్జస్ట్‌మెంట్స్‌ను యోగ కాన్ఫరెన్స్‌లలో కోర్సులాగా ప్రాక్టీసు చేయటం చాల అవసరమని నా ఉద్దేశ్యము.

1960 తరువాత, ఉద్యోగరీత్యా సుదూర ప్రాంతములలో ఉండటం వల్ల, నాకు వీరిని తరచు కలవటం కుదరలేదు. 1968లో గుంటూరు అరండల్‌పేటలో, రంగనాయక స్వామి దేవాలయము ప్రక్కగల మన్నవ హనుమంతరావు గారింట్లో 'మే' కాన్ఫరెన్స్ జరిగింది. తిరిగి వారిని అక్కడ కలిశాను. ఆ తరువాత షుమారు 20 సంవత్సరములు వారిని కలవ లేకపోయాను. యోగ మిత్రులు కీ॥శే॥ ధర్మవరపు నరసింహారావు (D.N.Rao) గారి ద్వారా, వీరిని గురించి వీరి యాక్టివిటీస్‌ను గురించి తెలుసుకుంటూ ఉండేవాడిని. 1987 డిశంబర్ 27న పిడుగురాళ్ల యోగ కాన్ఫరెన్స్‌కు వెళుతూ, మధ్యలో గుంటూరులో దిగి వారింటికి వెళ్లాను. చాలాకాలం తరువాత కలవటం. వారు చాలా సంతోషించినారు. వారి కోరికపై రెండు

రోజులున్నాను. ఆ రెండు రోజులు రాత్రి 12, 1 గం. వరకు సంభాషణ సాగింది. యోగాన్ని గురించి, యోగమిత్రులను గురించి అనేక విషయాలు దొర్లినవి. తాను మాస్టర్ యం.బి.యస్. శరీరము చాలించిన తరువాత, యోగ లక్ష్యసాధన కొరకు నిర్వహించిన కార్యక్రమమును నాకు తెలియచేశారు. ముఖ్యంగా, భూమి అక్షము ఎడ్జస్ట్‌మెంట్ కొరకు భూమి, నీరు, గాలి, వాతావరణము నందలి కాలుష్య నివారణ కొరకు, ప్లానెటరి ఎడ్జస్ట్‌మెంట్స్ కొరకు ప్రార్థనల ద్వారా, సంకల్పముల ద్వారా కృషి చేయుచున్నానని, ఫలితములను గురించి, తానూహించినది, సరియగునో కాదో అని నమ్మకమైన ఇతర మార్గముల ద్వారా (Relative Methods) సరిచూచుకొనుచున్నానని నాకు చెప్పినారు. తనను గురించి హోరా (పరాశరనాడి?)లో ఇటు చెప్పబడియున్నదని నాకు తెలియచేశారు. అందు మాస్టర్ సి.వి.వి.గారు ప్రారంభించిన యోగ కార్యక్రమమును కొనసాగించుటకై వారు జన్మించినట్లు అందున్నదట. అంతేకాదు ఈ విషయమును ధృవపరచుటకు వారు మరియొక 'ఋజువు' చూపించారు. మా గురువుగారు, మాస్టర్ యం.బి.యస్.గారు, వారి డైరిలో ఒకచోట నారాయణరావు గారిని గురించి వ్రాసికొన్న విషయముల యొక్క కాపీని నాకు చూపించారు. అందు నారాయణరావు మరియు వారి సతీమణి కొరకు స్పెషల్ ప్రేయర్ అని వున్నది. నేను దానిని బాగా చదివి దాని భావమేమిటో, తనకు తెలియచేయమని చెప్పినారు. దానిలో కొన్ని పారిభాషిక పదములు, సాంకేతిక శబ్దములు (Code words) ఉన్నవి. అర్థము చేసికొనటం నా వల్ల కాదనిపించింది. ఐనా మాస్టర్‌గారికి నమస్కారం చేసి నాకు తోచిన విధంగా అర్థం చెప్పినాను. దాని సారాంశమిట్లున్నది. He will do the Master's work for sometime under close



C.V.V. (January).p65 Shreesai Graphics Finals 13

guidance. He will later probe into universe of his own and would complete the work of Master అనగా, మాస్టర్‌గారు ఉద్దేశించిన పనిని ఇతడు కొంతకాలము వారి సన్నిహిత మార్గనిర్దేశములో నిర్వహిస్తాడు. ఆ తరువాత తాను స్వయముగా తన విశ్వాంతరాళములోనికి చొచ్చుకొనిపోయి మాస్టర్‌గారి పనిని పూర్తిచేయును". గురువుగారు స్వయముగా డైరిలో వ్రాసికొన్న విషయమును గురించి వ్యాఖ్యానించవలసినదేమున్నది. అసలు ప్రార్థన మాత్రము నాకు పూర్తిగా అర్థము కాలేదు. ఐనా ప్రార్థనలకు అర్థాలు వెదకవద్దని మాస్టర్‌గారే చెప్పినారు కదా!

29వ తేది ఉదయం నా వర్కింగ్‌ను గురించి అడిగారు. మాస్టర్‌గారి కరుణా ప్రవాహము శిరస్సు పై నుండి క్రిందగల కేంద్రములకు ప్రవహించటమేనా లేక కుండలిని వర్కింగ్ కూడ జరుగుచున్నదా? అని వారి ప్రశ్న. రెండవది ప్రస్ఫుటంగా అనుభూతము అగుట లేదని నా జవాబు. నన్ను నిలవబడమని ఈ ప్రార్థన చెప్పినారు. "Please link me to the origin. Kundalini working at Master's Bidding" (మాస్టర్‌గారి ఆజ్ఞానుసారంగా, ఆరిజిన్‌తో కనెక్షను ఏర్పడి కుండలిని వర్కు జరగాలి). ప్రార్థన చెప్పిన అనంతరము కుండలిని వద్ద టచ్ ఇచ్చారు. ఆ మరుసటిరోజు నుండి కుండలిని వర్కు బాగుగా అవగాహన కావటం మొదలయినది. అప్పటి నుండి ఈ వర్కింగ్ కొనసాగింది. కుండలిని వర్కింగ్ ఒక నెల తరువాత తీవ్రమయింది. కుండలి ఫోర్స్, మణిపూరక సెంటర్ వరకు పని చేయుచున్నట్లు గమనించాను.

దిడుగు నారాయణరావు గారు ది.16-1-88 రాత్రి గం.11-50 ని॥లకు శరీరము వదిలారు. విషయము తెలిసి నేను, D.N.రావు (ధర్మవరపు నరసింహారావు) హైదరాబాద్ నుండి 10వ రోజున

గుంటూరు వెళ్లాము. వారి స్థూలశరీర విసర్జనము గురించి వారి బంధువులు మిత్రులు, శిష్యులు చెప్పిన విషయాలు ప్రస్తుతము జ్ఞాపకమున్నంతవరకు ఇట్లున్నవి.

1) వారు స్థూలము వదలటానికి నాల్గు రోజులు ముందు, వారి ఆంతరంగిక మిత్రులయిన రాయసం బుచ్చి రామచంద్రరావు గారికి (వీరికి మదర్‌తో టచ్ ఉన్నది. వీరి ద్వారా నారాయణరావు గారు, తాను సత్యములని గ్రహించిన యోగ విషయములను వీరి ద్వారా మదర్‌ను సంప్రదించి వెరిఫై (సరిచూసుకొనుట) చేసికొనెడివారని తెలిసింది.) వారి స్వగ్రామము పుసులూరులో విజన్‌లో కనబడి ఈ క్రింది ప్రార్థనలు వారిచే చేయించినట్లు అనుభూతమయింది.

1) Direct link to origin (ఆరిజిన్‌తో నేరుగా లింకు ఏర్పడాలి.)

2) Link me to origin directly (ఆరిజిన్‌తో డైరెక్టుగా లింకు చేయవలసినది.

ఆ మరునాడు వారు గుంటూరు వచ్చి D.N. గారితో తన అనుభవమును గురించి తెలియచేశారు. బహుశా ఈ రెండు ప్రార్థనలు, వారు బుచ్చి రామచంద్రరావు గారికి చెప్పినవి కాదని, తానే స్వయంగా ఆరిజన్‌తో లింకు ఏర్పాటు చేసికొనుటకు ప్రయత్నించటం వల్ల శరీరము తట్టుకోలేక రాలిపోయిందని నా అభిప్రాయము. వారు శరీరము చాలించు నాటికి, వారి శరీరము చాలవరకు శిథిలమైనట్లు నేను వారిని కలిసినపుడు గమనించటం జరిగింది.

2) చివర రెండు, రోజులలో మణిపూరక సెంటరు క్రింద (బొడ్డు వద్ద) సెంటరులో బాధ అనుభవించారు. కారణం తెలియదు.



C.V.V. (January).p65 Shreesai Graphics Finals 14

3) బుచ్చి రామచంద్రరావు గారు ధ్యానములో మదర్‌ని ఆహ్వానించి, ఇలా జరగటానికి కారణమేమని ప్రశ్నించగా, ఆమె నేరుగా ఏ జవాబు చెప్పక "కారణం ఆయనకు తెలియదా? అని జవాబు చెప్పారు.

4) తన శరీరము శిథిలమై, నిరుపయోగమైన స్థితిలో నున్నదని, తెలిసి కూడా Link with origin (ఆరిజిన్‌తో లింకు ఏర్పాటు చేసికొనటం) అనే ప్రయోగం చేశారు. ప్రాణం పోవటమో, లేక లింకు ఏర్పడి యోగము సిద్ధించటమో ఏదో ఒకటి తేల్చుకోవాలని, మొండిగా వ్యవహరించారు.

5) తన శరీర పరిస్థితి, వారికి బాగా తెలుసు. జీవితము నామమాత్రముగా కొనసాగుచున్నది. ఇక ఇది ఉంటే ఏమి పోతే ఏమి అనే నిరాశతో ఆ ప్రయోగం చేశారు.

6) చివరి దశలో foresight (భవిష్యత్ జ్ఞానము పని చేసినట్లున్నది. ది. 15, 16 తేదీలు గడిస్తే, గండం గడిచినట్లేనని, అలా జరిగితే, లింకు ఏర్పడి, యోగము త్వరలో సిద్ధించటానికి మార్గము సుగమము కాగలదని వారు చెప్పినట్లు తెలిసినది.

7) శరీరం చాలించటానికి ఒక రోజు ముందు D.N. గారి బంధువు A.S.R. మూర్తిగారు, మహబూబ్‌నగర్‌లో స్వగృహములో, ధ్యానములో నుండగా D.N. అనే అక్షరములు కనబడటం, అదే సమయంలో నేను పోతున్నాను, అనే మాటలు వినబడటం జరిగిందట. వారు "ఇకముందు మమ్ములను ఎవరు గైడ్ చేస్తారు అని అడుగగా, "ఇక ముందు కూడా నా గైడెన్స్ ఉంటుంది" అని వారు చెప్పినట్లు, ఆయనే స్వయంగా నాతో చెప్పినారు.

8) గుంటూరు, కొత్తపేటలో నరసింహం గారనే దేవీ ఉపాసకులుండేవారు. నారాయణరావు గారికి వీరితో బాగా

పరిచయమున్నది. తాను చేసే అనేక ప్రయోగాలకు, వీరి ద్వారా అమ్మగారి (దేవి) అభిప్రాయమును తెలిసికొని, తద్వారా, తాను అనుకున్నది సరియేనా కాదా అని సరిచూసుకొనేవారు. 10వ రోజు సాయంత్రం నేను, ధర్మవరపు నరసింహారావుగారు, వారిని కలిసి D.N. శరీరము వదలి వెళ్లటానికి కారణమేమని అడిగినాము. వారిలా చెప్పినారు "వారి విషయములో విశుద్ధ – సహస్రహార సెంటరులకు మధ్య హయ్యర్ బ్రిడ్జి ఏర్పాటు కాలేదు. కుండలిని నుండి విశుద్ధ కేంద్రము వరకు మాత్రమే శ్వాసించకలిగారు. దానికి పైన సహస్రారము వరకు కాదు వారి మరణానికి ఇదే కారణము అన్నారు. 26వ తేదీన వారు ధ్యానములో నుండగా, మధ్యాహ్నము 1.00 గంIIకు, D.N.గారు వారికి కనిపించి "నేను మళ్లీ వస్తాను. సాధకులతో contact (సంబంధము) కల్గి ఉంటాను. (I will keep contact with Sadhakas) అని అన్నారని మాకు తెలియచేశారు.

9) నారాయణరావు గారు శరీరము వదిలే సమయంలో పిడుగురాళ్లలో మదర్‌కు ఒక విజన్‌లో మాస్టర్ యం.బి.యస్.గారు శాంతి భవనంలో కూర్చొని, ఇలా అన్నారు "ఇక లాభంలేదు" అని.

డిశంబర్ నెలాఖరున వారిని కలవక ముందు, కొన్ని నెలల క్రిందట, హైదరాబాద్ నుండి వారికి ఒక లేఖ వ్రాశాను. నా వర్కింగు, నా అనుభవములు కొన్ని వారికి తెలియపరిచి, వారి సలహా అడిగాను. వెంటనే జవాబు వచ్చింది. "నేనెవరిని నిన్ను గైడ్ చేయటానికి మాస్టర్ యం.బి.యస్.గారే నీకు తగిన సమయంలో గైడెన్స్ ఇస్తారు. ఒక్కటిమాత్రం చెపుతాను. ఉద్యోగము నీవొక్కడివే చేయటం లేదు. నీవు సీనియర్ యోగసాధకుడవై యుండి (నేను దాదాపు వారు యోగంలో చేరినపుడే యోగంలో చేరాను) మన యోగం విషయము, యోగసిద్ధికై (fulfillment) నీ బాధ్యత గ్రహించి పని చేయాలి కదా!



C.V.V. (January).p65 Shreesai Graphics Finals 15

చేస్తున్నావా? Remember, what a developed Sadhaka can do is, to think like Master, act like Master, behave like Master and be as universal as Master. (డెవలప్ అయిన సాధకుడు చేయవలసినదేమంటే, మాస్టర్ గారి వలె ఆలోచించటం, మాస్టర్ గారి వలె నడుచుకొనటం మాస్టర్ గారి వలె విశ్వమానవ శ్రేయస్సు కొరకు విశాల దృక్పథం కలిగి యుండటం.)

నారాయణరావుగారు, మన యోగం సిద్ధించాలంటే సాధకుల లోను, విశ్వములోను భూమిలోను జరుగవలసిన వర్కింగ్స్ ఎడ్జస్టమెంట్స్ అన్నింటిని ఏర్చి, కూర్చి ఒక పట్టిక తయారు చేశారు. దీనికై వారు చాల కృషి చేశారు. విజయవాడలో కవులూరి సీతారామయ్య గారింట్లో జరిగిన ఒక కాన్ఫరెన్స్‌లో "వర్కింగ్స్ అండ్ ఎడ్జస్టమెంట్స్‌ను' ఒక కోర్సులాగా ఒక పద్ధతి ప్రకారం చేశారు. నారాయణరావుగారు దాసుగారు కూడ ఇందు పాల్గొన్నారు. కోర్సు చేసే సమయంలో, వారు అలా ప్రాక్టీస్ చేయటం సరియగునా కాదా అనే దానికి ఋజువు కనబడింది. సీతారామయ్య గారికి, మాస్టర్ సి.వి.వి.గారు ధ్యానములో దివ్య తేజోరూపంతో కనబడినారు. అనగా ఇవన్ని వర్కవుట్ అయితే యోగం సిద్ధించటం తథ్యమని గైడెన్స్ లభించిందన్న మాట. నారాయణరావు గారు మరొక ప్రయోగము కూడ చేశారు. గుంటూరులో సెంటరు నడిపే రోజులలో ఒక వినూత్న ప్రయోగం చేశారు. ఆసక్తి, అవకాశము గల సాధకులతో ఒక కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసి కొద్దిపాటి విరామంతో, వారిచే అన్ని కోర్సులు వారం, పదిరోజులలో పూర్తి చేయించారు. మారెళ్ల నాగరాజుగారు కోర్సులు చదవటం, సాధకులు కళ్లు మూసుకొని వర్కింగ్ observe చేసికొనటం. ఇదీ పద్ధతి. ఇది ఒక విధంగా సాహసమే. అలా

నాగరాజు గారు (మాస్టర్ యం.బి.యస్.గారి కుమారులు) చదివిన కోర్సులు. టేపులలో రికార్డు చేయబడినవి. ప్రస్తుతం ఆ టేపులు ఎక్కడున్నవో తెలియదు. ఇలా ప్రయోగం చేయటానికి కారణమేమై ఉంటుంది? ఏ సాధకుడైనా అన్ని కోర్సులు చేయటం అసంభవము. కనీసం ఇలా చేసి, ఆ కోర్సులలోని ప్రేయర్స్ వినటం వల్ల సౌండ్ ప్రిన్సిపుల్ (ఫొనెటిక్ ఎఫెక్ట్ వలన వారి శరీరములలో, తగిన మార్కింగ్స్ ఏర్పాటు అయి, ఆ తరువాత వారి సాధన వలన సంపూర్ణమైన డెవలప్‌మెంట్ జరుగగలదని, వారిలా చేసి ఉండవచ్చునని నా భావన. ఇలా కోర్సులు చేయబోతున్నామని, 10 రోజులు సెలవు తీసికొని వచ్చి తమతో జాయిన్ కమ్మని డి.ఎన్.రావు గారి ద్వారా నాకు కబురు చేశారు. కాని నాకు అలా చేయటానికి వీలు కాలేదు.

వారు అనుకొన్న విధంగా ఆరిజిన్‌తో లింకు ఏర్పడినట్లయితే, 1988, మే కాన్ఫరెన్స్ గుంటూరులో పెద్ద ఎత్తున నిర్వహించి రియలైజేషన్ అండ్ రివీలైజేషన్ - అనే ప్రక్రియను తాను నిర్వహించెదనని వారు మిత్రులతో చెప్పినట్లు తెలిసినది.

నారాయణరావు గారు శరీరము చాలించక ముందు కూడా అప్పుడప్పుడు నా యాస్ట్రల్ వర్కింగ్‌లో కనబడేవారు. శరీరం వదలిన తరువాత కూడ కలలో కనబడి మాట్లాడటం జరిగింది. నేను నా డైరిలో వ్రాసికొన్న దానిని ఈ క్రింద ఉదహరిస్తున్నాను. ది.4-5-1987 - "నాల్గు రోజుల క్రిందట దిడుగు నారాయణరావు కలలో కనబడినాడు. మంచి వయసులో ఉండి, ఉత్సాహంగా ఉన్నాడు. ఒక విధమైన గ్రేస్‌తో కళకళలాడుచున్నాడు. కారును స్వయంగా నడుపుకుంటూ వెళ్లపోతూ "మీ ఇల్లు ఎక్కడ? గుర్తించటానికి ఎదురుగా ఏమైన గుర్తు ఉన్నదా? అని ప్రశ్నించారు."



ది.11-12-89

రాత్రి అంతా యోగానికి సంబంధించిన కలలు ఉదయం నిద్ర తీచిన తరువాత అన్ని విషయాలు స్పష్టంగా గుర్తుకు రావటం లేదు. గుర్తున్నంతవరకు వ్రాస్తున్నాను.

1) ఎక్కడో యోగ కాన్ఫరెన్స్ జరుగుచున్నది. నారాయణరావు కొలవాసి జానకిరామశర్మ ఇద్దరు మాత్రమే నాకు తెలిసిన వారు. మిగతా సాధకులంతా కొత్త వారు. శరీరము తేలికగానుండి భూమికి ఐదారడుగుల ఎత్తున, నేను నారాయణరావు దిగంబరంగా పద్మాసనంలో కూర్చొని ఎగురుచున్నాము. కొంతసేపయిన తరువాత "ఇంక దిగు" అని ఆయన అన్నాడు. వీలుకావటం లేదు. క్రిందనున్న ప్రెషర్ వల్ల మన ఇష్టమున్నను దిగలేము కదా?" అని నా జవాబు. ఫరవాలేదు నేను చెపుతున్నాను కదా దిగు అన్నారు. అప్పుడు మాత్రము సులభంగా దిగకలిగాను. నిద్ర మెలకువ వచ్చింది. మళ్లీ నిద్రపోయాను. అదే కల తిరిగి కొనసాగింది. నారాయణరావు నాతో "నీవు ఇంటి వద్దనే ఉంటావు గదా అన్నారు. నేను జవాబుగా, "నేనెక్కడికి పోతాను. రిటైరైపోయాను. నాకు ఏ వ్యాపకములు లేవు. యోగం విషయములో మనమేదైనా చేయాలి. నీవు ఎప్పుడయినా రావచ్చును" అని అన్నాను.

...........

తారీఖు గుర్తులేదు. వారు శరీరం చాలించిన ఒకటి రెండు నెలల కనుకుంటాను. కలలో కనిపించాడు. చకచక నడుచుకుంటూ వెళుతున్నాడు. వారితో మాట్లాడాలని నా సంకల్పము. ఐదారడుగుల దూరంలో ఉన్నాడు. పలకరించాను. కాని వారు "నేను చాల బిజీగా నున్నాను. తరువాత మాట్లాడుకుందాము అని అర్థం వచ్చేలాగా, ఆగు అనే పద్ధతిలో చేయి వూపి, వెనుకటి స్పీడ్‌లో వెళ్లిపోయాడు."



C.V.V. (January).p65 Shreesai Graphics Finals 16

ది. 15-1-1990 కల

నా రెండవ కుమారుడు శ్రీనివాస ప్రసాద్ నారాయణరావు దగ్గరకు వెళ్లి వచ్చాడు. ఆయన ఎల్లోకలర్ పేపర్‌పై ఉత్తరం వ్రాసి పంపినాడు. అది తీసికొని వచ్చునపుడు నాల్గు మడతలుగా నున్నది. వాడు దానిని నాకు ఇచ్చేటప్పుడు రెండు మడతలుగా విడిపోయి ఉన్నది. వేరే ఏమైనా చెప్పాడా అని అడిగినాను. లేదని జవాబు చెప్పాడు. ఆ ఉత్తరం తీసికొని యధాలాపంగా దాని వైపు చూచాను. బయటికి బాగా కనబడే ఒక వాక్యము చదివాను. అది ఇలా వుంది "It is for you and you only to further Yoga" అనగా నీవే ఈ యోగమును ముందుకు నడిపించాలి". ఉత్తరం పూర్తిగా చదవాలని విప్పాను. ఇంతలో మెలకువ వచ్చింది.

.......

ది.9-11-95 - కలలో దిడుగు నారాయణరావు కనిపించాడు. చాలాసేపు మాట్లాడినాడు. నిద్ర లేచిన తరువాత మాట్లాడిన విషయములేవి గుర్తు లేదు. కాని ఒకే ఒక్క విషయం గుర్తున్నది. ఆయన ఇలా అన్నాడు. "కృష్ణమూర్తీ! నిన్ను, నన్ను గురించి ఆ వనజాక్షి చాల అసభ్యంగా మాట్లాడింది. ఆమె అలా చేయటం ఎందుకు? ''నేను ఆయునతో నా వర్కింగ్‌ను గురించి చెపుదామనుకున్నాను. కాని కుదరలేదు."



C.V.V. (January).p65 Shreesai Graphics Finals 17

## ప్రశ్నలు - జవాబులు

మన సాధకుల మీద రాశీచక్ర ప్రభావము ఉండదు అంటారు. జ్యోతిశాస్త్ర సూచనల ప్రకారము వీరి జీవితము నడువదా? ఎందుకని?

మానవరూపము ఏర్పడుటకు మన gaseous form ఒక రూపమును తీసుకొనుటకు మన gaseous formలోని ఆది ఆత్మ నుండి ఒక ఆత్మకిరణము మొదట తన యాస్ట్రల్ రూపమును తరువాత physical రూపమును రాశీచక్రములోని ప్రతి రాశిని ఒకదాని తరువాత ఒకటిగా తన force లకు ద్రవ్యస్థితిని కల్పించుచూ దేహ నిర్మాణము జరుగును. ఈ విధముగా తన దేహ నిర్మాణమునకు అవసరమయిన 360 డిగ్రీల రాశీచక్ర మెమొరాండంను ఏర్పరచుకొనును. అందువలన మానవ రూపనిర్మాణమునకు రాశీచక్రము మూలము అంటారు. రాశీచక్రము అనగా మన దేహము ఏర్పడుటకు మన memory లేక ఆత్మతను రూపధారణకు వచ్చు సమయములో అది ప్రవేశించు రాశి మీద, అప్పటి గ్రహస్థితుల మీద అనగా ఏఏ గ్రహములు ఏఏ రాశులలో ఉన్నవో వాటి మీద, వాటి కారకత్వముల మీద ఆధారపడును. మన రూపము యొక్క ప్రణాళికను మన యోగ భాషలో memorandum అంటారు. Memory adopts memorandum అనగా మన రాశీచక్రములో memory పరిభ్రమించుచూ అందు నిర్దేశింపబడిన ప్రణాళికను అమలుజరుపుటకు కావలసిన సామర్థ్యమును తన నుండి విడుదల చేయుట జరుగును. సామాన్యముగా ఈ ప్రణాళిక ప్రపంచ ప్రణాళికగా ఉండును. ప్రపంచము నందు జరుగవలసిన

కార్యక్రమములు ఒకదాని తరువాత ఒకటిగా ఎప్పుడు ఎట్లా జరగాలో ముందుగానే నిర్దేశింపబడును. స్వల్ప మార్పులకు చేర్పులకు అవకాశము ఏర్పరచబడి ఒక నిర్దేశిత లబ్ధి కొరకు ప్రపంచ ప్రణాళికలో మనదైన వంతుగా మన జీవన ప్రణాళిక నిర్ణయింపబడును.

ఈ రాశీచక్రము ఇచ్చు development సామాన్యముగా ప్రపంచ ప్రణాళికా పురోగతికే ఉపయోగపడును. ఆ పురోగతిలో మన spiritual development కూడా కొంతవరకు ఇమిడుండును. మనము యోగము చేసి మన పురోగతిని పెంపొందించుకొని శాశ్వతత్వమును పొందవలెననెడి కోరికతో జన్మ పరంపరను ఆహ్వానించుచున్నాము.

కానీ మన యోగములో మనము జగత్ ప్రణాళికను అనుసరించుచునే మన ఉన్నతికి ఎక్కువ ప్రాధాన్యము ఇచ్చి ప్రపంచ కర్మబంధనముల నుండి విముక్తిని పొందవలెననెడి సంకల్పముతో చేయుచున్నాము.

ఈ రాశీచక్రమును అనుసరించుచూ మన physical system లో గల ఆత్మ (memory) తన నుండి విడుదల అగుచున్న 1000 falls capacity తో ఈ రాశీచక్రమును నడుపుచుండును. ఇది ఇప్పటివరకు నడచుచున్న ప్రపంచ ప్రణాళిక. ప్రస్తుత memory తన జ్ఞాన తత్వమును 0.5 H.P. నుండి 3 H.P. వరకు పెంచుకొనుచు పని చేయును. మన ప్రస్తుత memory మన పూర్తి system లోని ఆది ఆత్మ చుట్టూరా తిరుగుతూ మన memorandum ను నడిపించుచున్నది. కానీ ఈ యోగము చేయు సాధకులలో మన స్థూల రూపమును నడిపించు memory మన system లోని ఆది ఆత్మచే మనము చేయు రకరకముల names వలన, Masters Adjustments వలన, Masters Regula-



C.V.V. (January).p65 Shreesai Graphics Finals 18

tions వలన ఉత్తేజపరచబడి memory నుండి వెలువడు ధారాపాతములు కోట్ల స్థితికి పెరిగినందువల్ల దాని యొక్క beating capacity వందల horse power కు పెరుగుట వలన వచ్చు వత్తిడుల వలన ఏర్పడిన "కాక" వలన మన దేహ నిర్మాణమునకు అవసరమయిన కుండలిని మీది పూతలు లేక రాశులను ఏర్పరచిన డిగ్రీలు వాటిలో గల air లు వాటి వాటి స్థితులలో అవి ఉండలేక పోయినందువల్ల మనము జన్మ తీసుకొనినప్పుడు ఉన్న రాశులలోని గ్రహ స్థితులు వాటి వాటి కారకత్వములకు మార్పులు జరుగుటకు అవకాశము కలదు. ఇట్టి పరిస్థితి పైన చెప్పిన పద్ధతులలో యోగసాధన చేసిన సాధకులకు మాత్రమే జరుగును. మన యోగ సాధనలో కర్మ బంధనలు తెగగొట్టబడును. కావున జాతకములో నిర్దేశించిన incidents జరుగునేమో కాని వాటి తాలూకూ బాధను మాత్రము పొందుట చాలావరకు తగ్గించబడును. ఇది సామాన్యముగా మనము గమనించుచునే ఉన్నాము. Reaching కు వచ్చిన సాధకులలో కొందరికి జీవిత కాలమును పొడిగించుట గాని కుదించుటగాని జరుగును. ఆవిధముగా యోగ సాధకుని జాతక చక్రమును మార్పు చేయుటకు అవసరమయిన కొన్ని names మన యోగములో కలవు. ఆయా names మనలో ఫలించినందువలన మన జాతక చక్రములో నిర్దేశించబడిన ప్రణాళికలో ఎప్పటికప్పుడు మార్పులు జరుగుచునే ఉండును. ఇది సూక్ష్మముగా పరిశీలించిన గమనించగలము.

## REPORT OF THE SPEACH OF A. SHANMUGAM AT LOTUS CONGREGATION 2006 AT GUNTUR

Addressing the assembled gathering of Sadhakas on Sunday morning on 15th October 2006 at Guntur Mr. Shanmugam said "Hearty welcome to all of you who had come from far and near to attend this Lotus Congregation 2006. Masters Blessings to you all. It is nearly 60 years since I joined this yoga. When I say this to our friends they immediately ask me to narrate my experiences. But I don't have any remarkable, experience except one in which I had immediately after joining this Yoga in 1945. I saw Masters picture as if in dhyana before a mountain cave with a few bones thrown around him. Even now this picture comes before my eyes whenever I think of that experience. I did have some remarkable healing experiences in my early days. When I tried to find out the reasons I realised that my in born tendencies are different from many others. There are in all four kinds of yoga namely Bakthi Yoga, Karma Yoga, Gnana Yoga and Raja Yoga. I found out that my actions and meditations are centered around Karma Yoga. A Karma Yogi is one who does whatever work that comes in his way to thebest of his ability without any motive of profit or selfish desire for wealth. I became a printer that is owner of a printing press and that too it was bought with the monetary help from our yoga friend T.S.Ramanujam. As printer I began to take notes of Master N.R.B.V.'s speeches, printed them and circulated them amongst our sadhakas. I did not calculate the profit I could get out of that but did it only as part of my service for my livelihood. This is what I had done for all that came to me for printing, be it be Vethathri Maharishi of Simplified Kundalini Yoga or Brahmakumaris of Sahaja Raja Yoga because of their trust in my perfection and punctual delivery unmindful of the cost or profit in the bargain. Though I didnot earn much I had the satisfaction of doing my work honestly and efficiently. It took me nearly 25 years to earn a decent profit and clear off my debts, since I didnot do my work with any profit motive behind.



C.V.V. (January).p65 Shreesai Graphics Finals 19

Even now, I am attending only to the work of executing the work that falls to my share in the work of Yoga School and my meditation usually runs around developing the Yoga School rather than my own development.

I have found in the instructions given by M.T.A. that the stability of our Yoga School and Society must be predominant in the minds of all our sadhakas and if sadhakas help the society towards its development, the society will be benefitted and the share of those benefits will surely accure to them also and that Master will surely give higher and higher lift to such sadhakas, who render any assistance to the stability and development of the society.

Now I am running 85 and it is only due to extension of life given to me by Master that I am here before you and rendering my service. I can assure you all that any little service rendered to our society will certainly be rewarded thousand fold by our gracious Master. Master not only attends to our needs

but also corrects us then and there if ever we go astray from our righteous path provided we are sincere and devoted in our selfless service to our Master. This is the only reward I am getting from our Master and I am thoroughly satisfied and happy about it.

Friends ! I have two more ambitions in my life. One is I want to collect a corpus fund of Rs.20 lakhs for our society and two I want to give special training to aspiring, Sadhakas who are prepared to come and stay in Kumbakonam for 5 days before may call and 5 days before December call and undergo the training. I want to make them undergo all the courses and adjustments as per programme followed by Master and recorded in the 24 volumes. These two I want to complete before the coming centenary celebrations in the year 2010.

Forms of Appeal for corpus fund are being distributed here and will also be posted to our sadhakas. This Corpus Fund Collection will go on till the target is achieved and so I request all our sadhakas to contribute liberally and help us in reaching the target early. I request those sadhakas who want to undergo this special training earnestly, systematically and punctuality duly sacrificing their personal ambitions and activities (for 10 days in a year total 40 days in 4 years 2007, 2008, 2009 and 2010) to write to Mr.Shanmuga Sundaram Yoga School, Kumbakonam before 21st December 2006.

Master Namaskaram

May Master Bless us all

May Master Bless the Whole Creation



C.V.V. (January).p65 Shreesai Graphics Finals 20

## కుంభకోణం యోగ స్కూలు శత జయంతి (1910-2010) శాశ్వత నిధి సేకరణ

మాస్టర్ సి.వి.వి. గారు 1910 సంవత్సరంలో యమ్.టి.ఎ. ఆదేశాల మేరకు సర్వ మానవాళి ఆధ్యాత్మిక అభ్యున్నతికై యోగ స్కూలు స్థాపించి, దివ్యమైన యోగ కార్యక్రమములు నడిపిన విషయము మీకందరికీ విదితమే. మాస్టర్ గారి స్థూల విసర్జన తర్వాత యన్.ఆర్.బి.వి.గారు యోగ స్కూలు నిర్వహణా భారాన్ని కొనసాగించిన విషయం కూడా మీకు తెలిసినదే! మహోన్నతమైన ఆశయముతో స్థాపించబడిన పవిత్ర స్థలమైన యోగస్కూలు నిర్వహణ కుంటుపడకుండా చూడడం మనందరి విధి.

ప్రస్తుత పరిస్థితులలో యోగ స్కూలు నిర్వహణకై 20 లక్షల రూపాయలతో ఒక శాశ్వత నిధి ఏర్పాటు చేసి, దీనిపై ప్రతి సంవత్సరం వచ్చే వడ్డీతో యోగస్కూలు నిర్వహణ కొనసాగించవలెనని నిర్ణయించడమైనది. 2006 అక్టోబర్ నుండి నిధి సేకరణ మొదలు పెట్టి, 2010 జూలై నాటికి పూర్తి చేయవలెనని మా ఉద్దేశ్యము. స్వచ్ఛందంగా ముందుకు వచ్చే వారి నుండి మాత్రమే విరాళములు స్వీకరింపబడతాయి. ఈ విరాళములకు భారత ప్రభుత్వ ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80G ప్రకారం పన్ను మినహాయింపు కలదు.

కనీస విరాళము రూ.2,000/- లు, గరిష్టంగా ఎంత మొత్తమయిననూ ఇవ్వవచ్చును. విరాళాన్ని ఒకేసారి యిచ్చేందుకు వీలులేనివారు, జూలై 2010 సం॥లోపు, విడతకు రూ.500/- చొప్పున, 4 సమాన విడతలుగా యిచ్చి పూర్తి చేయవచ్చును.

యిలా సేకరించిన మొత్తము అంతటినీ ప్రతి పదివేల రూపాయల మొత్తాన్ని ఒక డిపాజిట్టుగా కుంభకోణం ఇండియన్ బ్యాంకులో 2010 జూలై 31వ తేదీన మెచ్యూర్ అయ్యే వివిధ క్యుములేటివ్ డిపాజిట్లుగా వుంచడం జరుగుతుంది. అలా వచ్చిన ఫండ్ పూర్తి

మొత్తాన్ని ఒకే శాశ్వత డిపాజిట్టుగా 2010 ఆగస్టు 1వ తేదీ నాటికి బ్యాంకులో డిపాజిట్టు చేయబడుతుంది. దీనిపై వచ్చు వడ్డీని ట్రస్టు యొక్క సేవింగ్స్ ఖాతాకు జమ చేయబడుతుంది.

ఈ శాశ్వత నిధి నిర్వహణ మద్రాసు మాస్టర్ సి.వి.వి. యోగ ట్రస్టు నుండి ఇద్దరు సభ్యులు మరియు కుంభకోణం మాస్టర్ సి.వి.వి. యోగ ఫ్రెండ్స్ కార్యనిర్వాహక సభ్యుల నుండి ఎన్నుకోబడిన ముగ్గురు సభ్యులతో కూడిన కమిటి చేపడుతుంది.

మీరు యివ్వదలచిన విరాళాన్ని సూచిస్తూ – మీ అంగీకారపత్రాన్ని పూర్తి చేసి మాకు అందజేయగలరు. మీ విరాళాన్ని మాస్టర్ సి.వి.వి. యోగ ట్రస్టు పేరున కుంభకోణంలో చెల్లునట్లు డి.డి. రూపంలో గానీ లేక నగదు రూపేణా మా అనుబంధ కేంద్రములైన బెంగుళూరు, అనంతపురం నిర్వాహకులు శ్రీ కంచుపాటి జయకుమార్, శ్రీ చక్కా రామచంద్రప్ప గార్లకు గానీ పంపి ట్రస్టు రశీదును పొందవచ్చును.

అనుబంధ కేంద్రాల చిరునామా :

1) శ్రీ C.S. జయకుమార్,
'మాస్టర్ కృప'
డో.నెం. 2298–A, 2nd మెయిన్,
HAL III స్టేజ్, B.D.A. లేఅవుట్,
బెంగుళూరు – 560 017. ఫోన్ : 080–25260365.

2) శ్రీ C. రామచంద్రప్ప
డో.నెం. 6/193, కళ్యాణదుర్గం రోడ్,
అనంతపురం – 515 004. ఫోన్ : 08854 – 270004.

ఇట్లు
మాస్టర్ సి.వి.వి. యోగ ట్రస్టు తరపున
ఎ.షణ్ముగమ్



C.V.V. (January).p65 Shreesai Graphics Finals 21

## CORPUS FUND COLLECTION IN COMOMERATION OF THE CENTENARY OF OUR YOGA SCHOOL (1910-2010)

As you all are well aware, Master CVV under orders from 'MTA' established Yoga School at Kumbakonam in the year 1910 for the spiritual upliftment of entire Humanity through Briktha Rahita Taaraka Raja Yoga. After the Master left physical, Sri NRBV continued yoga programme at the Yoga School.

It is upto us the Yoga friends, to protect this Holy and Sacred place of our Master CVV. It is proposed to collect a sum of Rs.20 lakhs towards the Corpus Fund for the continued maintenance of the Yoga School at Kumbakonam out of the interest accuring on the deposit amount.

The collection will commence in October this year and end with July 2010. Donations are purely voluntary. Hence each sadhaka can decide the donation amount.Donations to this trust are exempted from Income Tax under section 80G of the Income Tax Act 1960.

Minimum donation shall be Rs. 2,000/-. Maximum is left to your own Discretion. Donations may also be sent in 4 equal instalments and total amount should be covered so as to reach us well before July 31st 2010. The collections will be deposited in blocks of Rs.10,000/- each in our Kumbakonam Indian Bank Account as Cumulative Deposits to

mature on 31st July 2010. Total collections upto that will be made into a single Life Deposit and only interest on that Deposit will be credited to our Savings Account and used for the maintenance of our Yoga School. This fund will be managed with 2 members from Master C.V.V. Yoga Trust, Chennai and 3 members elected from the Executive Committee of Master C.V.V. Yoga Friends Society, Kumbakonam.

Please fill in the 'Donor's Consent Form' and hand it over to us. Your donations may be sent in the form of D.D. in favour of 'Master C.V.V. Yoga Trust' payable at Kumbakonam, or in Cash to our Associated Centres at Bangalore and Anantapur organisers Sri Canchupati Jaikumar and Sri Chakka Ramachandrappa under receipt of the Trust. Their addresses are given hereunder.

1. Sri C.S.Jaikumar,
"Master Krupa"
H.No. 2298-A, 2nd Main,
HAL III Stage, B.D.A. Layout,
BANGALORE - 560 017.
Phone : 080 - 25260365.

2) Sri C.Ramachandrappa
H.No. 6/193,
Kayandurg Road,
Anantapur - 515 004. (A.P.)
Phone : 0854 - 270004.

Yours in Master's service
for Master C.V.V. Yoga Trust
A.SHANMUGAM



C.V.V. (January).p65 22 Shreesai Graphics Finals

## సమావేశములు
## డిసెంబర్ కాన్ఫరెన్స్ నివేదిక

పిడుగురాళ్ల యోగ స్కూలులో, డిశంబరు 30, 31 తేదీలలో యోగ ప్రార్థనా సమావేశములు సలక్షణముగ జరిగినవి. 80 మంది యోగసాధకులు ఈ సమావేశములలో పాల్గొన్నారు. ఈ రెండు రోజులలో, మాస్టర్స్ ఎడ్జస్టమెంట్ కోర్సు, ప్లానెటరి ఫోర్సెస్, ప్రోగ్రామ్ ఆఫ్ యోగ వర్కింగ్స్ అండ్ ఎడ్జస్టమెంట్స్ మరియు స్పెషల్ ప్రేయర్స్, సాధకులు ప్రాక్టీస్ చేసిరి. 31వ తేది ఉదయం 10-00 గం॥ తరువాత యోగ థియరి ఉపన్యాసములు జరిగెను. ముఖ్యముగా సృష్టి జరిగిన విధానము, పరిణామక్రమమును గురించి వక్తలు వారి అభిప్రాయములను సాధకులకు తెలియపరచిరి. యోగ మిత్రులు జానపాటి నారాయణమూర్తిగారు మాట్లాడుతూ నామరూప గుణరహితమైన ఆది స్థితిలో ఏదో ఒకచోట కలిగిన చలనమే సృష్టికి మూలమని తెలిపిరి. చలనముతో పాటు వేడి, ఆకాశము (స్పేస్) ఏర్పడుట, ప్యూర్ ఆటమ్స్ (అణువులు) చరించుట కుండలినుల ఉత్పత్తికి ప్రారంభమని తెలిపిరి. బ్రహ్మాండముల నిర్మాణము, ఒక్కొక్క బ్రహ్మాండములో రూపరహిత భావనా మయమైన వర్గ సృష్టి, ఆ సృష్టికి ఆత్మ, బుద్ధి, మనస్సు అనే నిర్దేశక సూత్రములు పనిచేసినవని, నాల్గవ బ్రహ్మాండము ముఖ్యముగా మానవ వర్గ సృష్టికి జరిగినను, అంతకు ముందు బ్రహ్మాండములలో జరిగిన భావనామయ సృష్టికి (ఖనిజ, వృక్ష, జంతు వర్గములు) రూపధారణ (కండెసేషన్) జరిగినదని, మానవునిలో గల కుండలినిలోని గాసియస్ ఫారమ్‌లో ఈ వర్గములకు సంబంధించిన, మూలకములున్నవని, ఇవే మనలోని ఫారిన్ మేటర్ అని, దీనిని తొలగించుకొనుటకు మన సాధన తోడ్పడునని ఈ ప్రక్రియ వేగవంతముగా జరగటానికి కొన్ని ప్రత్యేక

ప్రార్థనలున్నవని, సాధకులందరు ఆ ప్రార్థనలను ప్రాక్టీస్ చేయటం అవసరమని తెలిపిరి.

ఆ తరువాత గుంటూరు యోగమిత్రులు శ్రీ శివప్రసాద్‌గారు ఇదే విషయమును కొనసాగించి అనేక వివరములు తెలియచేసిరి. వారు ఆది స్థితి, నిర్గుణ స్థితి సగుణ స్థితి, అనే లెవెల్స్‌లో సృష్టి కొనసాగిందని, నిర్గుణ స్థితిలో గల నిల్, నన్, నాట్ మొదలగు 13 లెవెల్స్ ఉన్నవని తెలియచేస్తూ, వాటిని గురించి వివరించిరి. వెనుకటి మూడు బ్రహ్మాండములలోని వర్గ సృష్టికి సంబంధించిన, అన్ని గుణములు (రజోగుణము, తమోగుణము) మానవునిలో నున్నవని ఇవి కూడ ఫారిన్ మేటరేనని, దీనిని పూర్తిగా తొలగించుకొనటం ద్వారా మానవుడు లోపరహితుడుగా మారునని తెలిపిరి. మానవ దేహ నిర్మాణములో ఒలిడియర్ కోర్సు నెం.3, యొక్క ప్రాముఖ్యత తెలియచేస్తూ, ఒలిడియర్ 9 కూడ ఈ కోర్సులో ముఖ్యమైనదని తెలిపిరి.

కాన్ఫరెన్స్ ప్రారంభములో శాంతి భవనములో తూర్పునగల మాస్టర్ సి.వి.వి. గారి ఫోటోకు ఇరువైపుల అదే సైజు (5’ × 4’) మదర్ ఫోటో మాస్టర్ యం.యన్.గారి ఫోటో అమర్చటం జరిగింది. ఈ పని, ఇద్దరు యోగమిత్రులందించిన ధన సహాయముతో వీలు పడింది. 31 తేది రాత్రి 12-00 గంటలకు మెరిడియన్ ప్రార్థన, న్యూ ఇయర్ రెగ్యులేషన్, శాంతి ప్రార్థనలతో ఈ యోగ సమావేశములు ముగిసెను.

ఇట్లు
సెక్రటరి,
సత్యయోగ సాధక మండలి,
పిడుగురాళ్ల.



C.V.V. (January).p65 Shreesai Graphics Finals 23

మాచర్ల
ది.18-11-2006.

పూజ్యశ్రీ ఎ.వి. శ్రీనివాసాచార్యుల వారు ది.5-11-2006న దివంగతులు అయిన సందర్భములో ది.18-11-2006న ఉదయం 10-20లకు వారి ఆత్మ శాంతి కొరకై యోగసాధకుల నిలయమైన శ్రీ రెడ్డి నాగేశ్వరరావు గారి స్వగృహములోయోగ మిత్రులు శ్రీ కాశీ విశ్వనాథం గారి ఆధ్వర్యములో సంతాప సమావేశము జరిగినది. ఈ కార్యక్రమములో విజయారెడ్డిగారు, నాగేశ్వరరావు గారు, ఏడుకొండలు, అన్నపూర్ణమ్మ, శివకుమారి, మల్లేశ్వరి, అనసూర్యమ్మ, మంజుల మొదలగువారు పాల్గొన్నారు. నాకు చికెన్‌గున్యా జ్వరం రావటం వలన నేను లేచి నిలబడే స్థితిలో లేకపోవటం వలన నేను నా ఇంటిలో అదే సమయంలో ప్రార్థన చేసినాను.

ఇట్లు
యోగమిత్రుడు
ఉల్లి రామసుబ్బయ్య
మాచర్ల.

మాస్టర్ సి.వి.వి. యోగ ఫ్రెండ్స్ సొసైటీ
గుంటూరు - 522 002.

మాస్టర్ సి.వి.వి. యోగ ఫ్రెండ్స్ సొసైటి, శ్రీ శ్రీనివాస మూర్తిగారు సమన్వయంగా కలిసి డిసెంబర్ కాల్ 31వ తేదీన ఉదయం 6 గం॥ల నుంచి, సాయంత్రం 7 గం॥ల వరకు గుంటూరు సంస్కృత కళాశాల యందు జయప్రదంగా నిర్వహించినాము. సుమారు ఉదయం 90 మంది సాయంత్రం 120 మంది సాధకులు

పాల్గొన్నారు. Order Course, Drop Course, Planetary Course, బ్రీతింగ్ ప్రిన్స్‌పుల్స్, సాయంత్రం 6 గం॥ ప్రార్థన, Health Names తో, మరల రాత్రి 12 గం॥ మెరిడియన్, 1-1-07 ఉదయం 6 గం॥ ప్రార్థనతో డిసెంబర్ కాల్ ముగిసింది.

ఉదయం, సాయంత్రం, టిఫిన్, కాఫి, భోజన వసతి శ్రీ శ్రీనివాస మూర్తిగారు ఏర్పాటు చేసినారు.

మాస్టరు గారి సేవలో...

ఎం.ఎస్. రామమోహనరావు

## APPEAL

### CORPUS FUND FOR YOGA JOURNAL

### యోగా జర్నలు మూలనిధికి విరాళములకై విజ్ఞప్తి

యోగా జర్నలు మనుగడకు మూలనిధికై విరాళములను అభ్యర్థించు విషయము మీరెరుగనిది కాదు. ఇంతవరకు విరాళములిచ్చిన దాతల వివరములు ఈ విధముగా నున్నవి. ఈ విరాళముల నెలసరి ఆదాయముతో జర్నలు ప్రచురణ కొనసాగించవలెనని సంకల్పము. జర్నలు ప్రచురణ ఆగిన మీరిచ్చిన విరాళము తిరిగి మీకు ఇవ్వబడును. ఎవరు మీకు తిరిగి ఆ ధనమును చెల్లించగలరో తెలియచేస్తూ మీకు విరాళము రశీదు తరువాత పంపబడును. మీ అందరి సహకారముతో మా లక్ష్యమును నెరవేర్చమని మాస్టరు గారిని ప్రార్థిస్తున్నాము.



C.V.V. (January).p65 Shreesai Graphics Finals 24

1. Miss V. Vimala, Hyderabad, రూ. 400-00
2. Miss Dr. Kalyani, Vijayawada, రూ. 1,116-00
3. Sri P.V.D. Guptha, Guntur, రూ. 20,000-00
4. Sri Aki Ramakrishnaiah, Piduguralla, రూ. 1,000-00
5. Sri K. Rangacharyulu, Guntur, రూ. 5,000-00
6. Smt. A. Umasumedha, Hyderabad, రూ. 1,116-00
7. Sri Ch. Satyanarayana, Khammam, రూ. 1,000-00
8. Sri P. Bhavannarayana, Khammam, రూ. 500-00
9. Sri S. Kalavardhan, Guntur, రూ. 5,000-00
10. Sri P. Subha Rao, Kavali, రూ. 1,000-00
11. Sri D. Srinivasa Rao and Friends, C/o. R.K. Murthy, Hyderabad, రూ. 3,000-00
12. Sri P. Sudarshana Reddy, Hyderabad, రూ. 500-00
13. Sri N. Hanumantha Rao, Hyderabad, రూ. 1,116-00

14. Sri Challapalli Srinivasa Rao, Guntur, రూ.500-00

15. Sri K.V. Sambaiah, Guntur, రూ.500-00

16. Sri K. Balasubramanyam, Vijayawada, రూ.1,000-00

17. Sri R. Sambasiva Rao, Vijayawada, రూ.1,000-00

18. Smt. K. Parvathi, W/o. K.L.Reddy, Vijayawada, రూ.1,010-00

19. Sri S.V. Subbaiah, Guntur, రూ.5,000-00

20. Sri V. Chandramouleswara Rao, Khammam, రూ.1,000-00

21. Sri P. Durga Prasad, Jujhavaram, రూ.3,000-00

22. Sri P.V. Narasimha Rao, Guntur, రూ.500-00

23. Sri D. Nageswara, Hyderabad.
C/o. Sri P.V. Narasimha Rao, Guntur, రూ.500-00

24. Sri G.V.S. Reddy, S/o. G.V.Reddy, VJA, రూ.5,000-00

25. Smt. D. Sundaramma, Guntur, రూ.400-00



C.V.V. (January).p65 Shreesai Graphics Finals 25

26. Sri P.Kedareswara Rao, Guntur, రూ.2,500-00

27. కొందరు అజ్ఞాత యోగమిత్రులు, రూ.48,804-00

28. Sri J. Narayana Murthy, Piduguralla, రూ. 5000-00

29. Smt. M. Lakshmi, Hyderabad, రూ. 1,000-00

30. శ్రీమతి చల్లపల్లి లలిత, W/o. సి.యస్.యన్.మూర్తి, పండరిపురం, గుంటూరు. రూ. 2,000-00

31. Y.Anand, New Delhi. Rs.500-00.